RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 24 సోమవారం 30-6-2025 పేజీలు : 08

**విలేకరులు కావలెను**

నేటి సత్యం పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం వెనుక కుట్రకోణం?





- ఎయిరిండియా విమాన ఘటనపై కుట్ర కోణంలోనూ దర్యాప్తు
- విదేశాలకు బ్లాక్‌బాక్స్ పంపబోమని స్పష్టం చేసిన కేంద్రం
- రెండు ఇంజిన్లు ఒకేసారి ఆగిపోవడం అరుదైన ఘటన అన్న మంత్రి
- మూడు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి నివేదిక వెల్లడి
- దేశంలోని 33 డ్రీమ్‌లైనర్ విమానాలకు క్షుణ్ణంగా తనిఖీలు
- డీజీసీఏలో 419 టెక్నికల్ పోస్టుల భర్తీకి చర్యలు

**ఎయిరిండియాకు చెందిన ఏఐ 171 విమానం అహ్మదాబాద్ లో దుర్ఘటనకు గురై 260 మంది మృతి చెందడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఈ విమానం టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాలకే ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ పై కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదం వెనుక కుట్రకోణం ఉండే అవకాశాలున్నట్టు వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై కేంద్రం స్పందించింది. ఈ ఉదంతంలో కుట్ర కోణంపై కూడా దృష్టి సారించినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తును ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) చేపట్టిందని, అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతోందని ఆయన స్పష్టం చేశారు. పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.**



విమానం నుంచి స్వాధీనం చేసుకున్న బ్లాక్‌బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతున్నారంటూ వస్తున్న ఊహాగానాలను మంత్రి మురళీధర్ పూర్తిగా ఖండించారు. "బ్లాక్‌బాక్స్ మన దేశంలోనే, దర్యాప్తు సంస్థల వద్దే సురక్షితంగా ఉంది. దానిని ఎక్కడికీ పంపే ప్రసక్తే లేదు" అని ఆయన తేల్చిచెప్పారు. ఇది చాలా విషాదకరమైన ఘటన అని, ఏఏఐబీ దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభించిందని తెలిపారు. సీసీటీవీ ఫుటేజీని విశ్లేషించడంతో పాటు పలు ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు. రెండు ఇంజిన్లు ఒకేసారి విఫలం కావడం అనేది అత్యంత అరుదైన విషయమని మంత్రి పేర్కొన్నారు. "ఇది చాలా ప్రత్యేకమైన కేసు. అసలు రెండు ఇంజిన్లు విఫలమయ్యాయా లేక ఇంధన సరఫరాలో ఏమైనా సమస్య తలెత్తిందా అనేది దర్యాప్తు నివేదిక వస్తేనే స్పష్టత వస్తుంది" అని ఆయన అన్నారు. బ్లాక్‌బాక్స్‌లోని కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో పైలట్ల సంభాషణలు నిక్షిప్తమై ఉంటాయని, దర్యాప్తులో అది కీలకం కానుందని తెలిపారు. మరో మూడు నెలల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని, కాబట్టి ఇప్పుడే దీనిపై ఏమీ మాట్లాడటం

మిగతా 2లో

## పూరీ రథయాత్రలో అపశ్రుతి.. తొక్కిసలాటలో ముగ్గురి మృతి

- పూరీ రథయాత్రలో ఘోర విషాదం.. తొక్కిసలాట ఘటన
- గుండిచా ఆలయం వద్ద జరిగిన దుర్ఘటనలో ముగ్గురు భక్తుల మృతి
- మృతుల్లో ఇద్దరు మహిళలు, మృతులంతా ఖుర్దా జిల్లా వాసులు



**ఒడిశా :** ఒడిశాలోని పూరీలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రలో తీవ్ర అపశ్రుతి చోటు చేసుకుంది. గుండిచా ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో యాత్రలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరోవైపు రథయాత్ర ఆలస్యం కావడంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ దుమారం చెలరేగింది. జగన్నాథ ఆలయం నుంచి ప్రారంభమైన రథయాత్రలో భాగంగా జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి విగ్రహాలతో

మిగతా 2లో

## మాదిగలకు అండగా ఉంటూ సేవ చేస్తా: మంత్రి అడ్లూరి



**తిమ్మాపూర్ :** మాదిగలకు పనిచేసే విషయంలో అందరికంటే ముందు ఉంటానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆదివారం అల్గునూర్‌లోని కేఎంఆర్ ఉన్నతి కన్వెన్షన్‌లో మాదిగ అఫీషియల్ కాంగ్రెస్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తాను సామాన్య వ్యక్తినని, కష్టం తెలిసిన వాడినని, అందుకే అందరి కొత్త సుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు. జడ్పీటీసీగా పనిచేసిన కాలంలో తాను పాలకుల నుండి అనేక అవమానాలు

మిగతా 2లో



## తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది కానీ అవినీతి మాత్రం పోలేదు: అమిత్ షా

2

## వాళ్లిద్దరికీ తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యం: మహేశ్ కుమార్ గౌడ్



2



2లో

## మరో మూడు నెలల్లో కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్...?

## కేంద్రం కాంగ్రెస్ కోసమో.. రేవంత్ కోసమో పని చేయదు : కిషన్‌రెడ్డి



2లో


RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
సోమవారం 30 జూన్ 2025

# వైద్య విధాన పరిషత్‌లో అవకతవకలు సరిచేయండి



**నేటి సత్యం. శేర్లింగంపల్లి. జూన్ 28** తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిషత్ మల్టీజోన్ టు నర్సింగ్ గ్రేట్ టు ప్రమోషన్లలో అవకతవకలు హెడ్ నర్స్ నుండి నర్సింగ్ నర్సింగ్ గ్రేట్ టు ప్రమోషన్లలో అవకతవకలు జరుగుతున్నాయని చెప్పేసి మల్టీజోన్ టు హెడ్ నర్సులు ఆందోళన వెలుబుచ్చుచున్నారు డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ ఆమోదం తెలిపి 15 రోజులు కావస్తున్న ఇంతవరకు కౌన్సిలింగ్ ని నిర్వహించలేదు కానీ అంతర్గతంగా రిటైర్డ్ అయిన వాళ్లకు మరియు రిటైర్డ్ కాబోతున్న వాళ్లకు వీళ్లు జూనియర్స్ అయినప్పటికీ కూడా ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది కానీ సీనియర్స్ అయిన మాకు మాత్రం ఇంతవరకు కౌన్సెలింగ్ నిర్వహించకుండా తత్సారం చేస్తూ మమ్మల్ని మానసికంగా శోభకు గురి చేస్తున్నారు ఇట్టి విషయాన్ని కమిషనర్ గారికి తెలియజేసినప్పటికీ కూడా మిన్నుకుండిపోయారు హైదరాబాదులో పని చేస్తున్న వారిని దృష్టిలో ఉంచుకుని ఈ విధంగా చేస్తున్నారని మాకు తెలియ వచ్చింది ఇట్టి విషయంపై పై అధికారులు చొరవ చూపి మాకు న్యాయం చేయాలని సీనియార్టీ లిస్టులో అగ్రభాగాన ఉన్న హెడ్ నర్సులు ఆవేదన వెలుబుస్తున్నారు ఇప్పటికైనా కమిషనర్ వైద్య విధాన పరిషత్ హైదరాబాద్ గారు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాము.

# ఇంటి స్థలాలు మంజూరు చేయండి





**నేటి సత్యం. కొల్లాపూర్. జూన్ 28** కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని టిడబ్ల్యూజే ఎఫ్ ఆధ్వర్యం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ( మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిథ్యం) లో జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం రోజుకు ఐదవ రోజుకు చేరినవి. దీక్షలకు ఉర్దూ దినపత్రికల రంగనాయకులు తన్వీర్ అలాగే టిఎన్జీవో సంఘ నాయకులు చేపల గోపి లు తమ మద్దతు తెలుపుతూ జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని మంత్రి జూపల్లి చేశారు. దీక్ష శిబిరం లో టి డబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణా మాట్లాడుతూ జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఐదు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న పాలకులు గాని ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కొల్లాపూర్ శాసనసభ్యులుగా మంత్రిగా కొనసాగుతున్న జూపల్లి కృష్ణారావు వెంటనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# తెలంగాణలో ఉన్నదంతా నాకిండ్రు...

### నిజం చెప్తే మహా న్యూస్ కార్యాలయం దాడి చేయిస్తావా...!

### ఇప్పటినుండి వాస్తవాలను బట్టబయలు చేసే జర్నలిస్టుల మేమే..






**రంగారెడ్డి జూన్ 29 నేటి సత్యం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణలో టిఆర్ఎస్ పాలనలో 33 జిల్లాలలో స్థలాలను కబ్జాలకు గురిచేసి ఫామ్ హౌస్ లు నిర్మించుకొని అక్రమించుకున్న వాస్తవాలను మహా న్యూస్ ఛానల్ బట్టబయలు చేస్తే మా ఇజ్జత్ పోయిందని మాజీ మంత్రి కేటీఆర్ మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేయడమే కాకుండా వాళ్ల వాహనాలను ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్న తలెత్తింది, జర్నలిస్టులకు రక్షణ లేని ప్రభుత్వాలు రాజ్యమేలుతుంటే అవినీతిని ఎలా బయటపెట్టాలని జర్నలిస్టులు తమలో తాము ప్రశ్నించుకుంటున్నారు, ఇంత జరిగిన ఇప్పటివరకు ఊరుకున్నాము కానీ ఇప్పటినుండి ప్రతి ఒక్కటి విడవకుండా మీ వాస్తవాలను బట్టబయలు చేసి కేసులు నమోదు చేయిస్తామని జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు, కెసిఆర్ కుటుంబం ఇలాంటి పనులు చేయించడంలో ఆరితేరిపోయారని ప్రజలు ఆరోపిస్తున్నట్లు సమాచారం, సమాజంలో ఇలాంటి రాజకీయ నాయకులు ఎప్పుడూ కనబడలేదని, గత 75 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రాలను పాలించిన సమయంలో కూడా ఇలాంటి దాడులు జరగలేదని యావత్ తెలంగాణ ప్రజలకు తెలిసిపోయిందని, జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కేటీఆర్ ను జర్నలిస్టులు ఎలా దెబ్బ తీస్తారో ఈ ఎన్నికల్లోనే జరుగుతుందని స్పష్టం చేస్తున్నారు, మండల నియోజకవర్గ జిల్లా స్థాయిలో పనిచేసే విలేకరులను తిట్టినా బూతు మాటలు మాట్లాడిన కొట్టడానికి వచ్చిన ఐదేళ్ల జైలు శిక్ష 50వేల జరిమానా కోర్టులో అప్పటికే తీర్పు ఇచ్చింది తెలియదా కేటీఆర్ కు ఆంబోతు లాగా టీవీ ఛానల్ లపై దూసుకు రావడం సిగ్గుచేటుగా ఉందని ప్రజలు వాపోతున్నారు, ఇలాంటి పనులు ఏ పార్టీ చేసినా ప్రజలు చేసిన ఊరుకునే ప్రసక్తి లేదని తిన్నది కక్కే వరకు వాస్తవాలు రూపకంగా బట్టబయలు చేస్తామని జర్నలిస్టులు భావిస్తున్నట్లు సమాచారం. మహా న్యూస్ ఛానల్ కు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్య తీసుకొని కేటీఆర్ పై కేసులు నమోదు చేసి జర్నలిస్టులకు న్యాయం చేయాలని 33 జిల్లాల జర్నలిస్టులో కోరుతున్నారు

# ఉభయ కమ్యూనిస్టు పార్టీల విలీనాన్ని కాంక్షించిన సుగుణమ్మ



**నేటి సత్యం కొండాపూర్. జూన్ 28**ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసేందుకు,.అణగారిన వర్గాలకు ప్రాణం పోసేందుకు ఉభయ కమ్యూనిస్టు పార్టీల విలీనాన్ని కాంక్షించిన సుగుణమ్మ ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఆసన్నమైందని పలువురు వక్తలు అన్నారు. హైదరాబాద్, కొండాపూర్, సిఆర్ ఫౌండేషన్, ఇంద్రజిత్ గుప్తా హాల్ లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ప్రముఖ కమ్యూనిస్టు నేత శాకమూరి సుగుణమ్మ సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సభకు సీఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ హాజరై మాట్లాడుతూ సుగుణమ్మ ఆమె మరణం మహిళా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. సుగుణమ్మ తన చివరి ఊపిరి ఉన్నంత వరకు కూడా ఉద్యమాల కోసం పని చేశారని గుర్తు చేశారు. సమాజం మనకు ఏం ఇచ్చిందనే భావనతో కాకుండా, మనం సమాజానికి ఏం చేశామనే ఆలోచనతోనే ఆమె ఉద్యమంలో పాల్గొన్నారని నారాయణ అన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆదర్శవంతమైన జీవితం గడిపిన సుగుణమ్మ పోరాట యోదురాలని కొనియాడారు. ఉద్యమాలను ఎలా చేయాలో రాబోయే తరాలకు సుగుణమ్మ బాట వేశారన్నారు. ఆమె జీవితం మొత్తం కమ్యూనిస్టు ఉద్యమాలతోనే ముడిపడిందన్నారు. భూస్వామ్య కుటుంబం నుంచి వచ్చిన సుగుణమ్మ ఉద్యమ కాలంలో ఎన్నో కష్టాలను అనుభవించారని, ఆమె భర్త ఎస్.వి.కె. ప్రసాద్ తోడుగా ఉద్యమంలో పాల్గొన్నారని, కమ్యూనిస్టులు ఏకం కావాలన్నదే ఆమె చివరి కోరిక అని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కలవాలని ప్రజలు బలంగా కోరుతున్నారని, సుగుణమ్మ కోరిక కూడా అదేనని అన్నారు. కర్రగుట్ట, ఛత్తీస్ ఘడ్ మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం ఊచకోత కోస్తుంటే ఎందుకు ఆత్మవిమర్శ చేసుకోవడం లేదని, తుపాకీతో కేంద్రాన్ని పడగొట్టే సత్తా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంపై చర్చించాలని, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఐక్యత దిశగా చర్చలు కొనసాగాలని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. సిపిఐ, సిపిఐ (ఎం) చీలిపోవడం ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. సిపిఐ,సిపిఐ(ఎం) ఎందుకు చీలిపోయామో ఎవరికీ తెలియదని, ఈ రెండు పార్టీలు కలవాలని తీర్మానం చేసుకున్న తర్వాత కూడా ఇంత వరకు కలవలేదన్నారు. పార్టీల కంటే ముందుగా ప్రజాసంఘాలను కలిపేందుకు సర్క్యూలర్ జారీ చేసినప్పటికీ ఫలితం లేకుండాపో యిందన్నారు.

సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ చిన్నతనం నుంచే సుగుణమ్మ ఉద్యమ బాట పట్టారని, ఆమె త్యాగాలు తమకు స్ఫూర్తిధాయకమన్నారు. కమ్యూనిస్టులు లేని సమాజం చూడలేమని సుగుణమ్మ అనేకసార్లు అనేవారని గుర్తు చేశారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు సభ జరిగే వరకు సుగుణమ్మ బతికిఉండే బాగుండేదని అన్నారు. భవిష్యత్తులో శక్తివంతమైన ఉద్యమం రావాలంటే సుగుణమ్మ స్ఫూర్తితో వామపక్ష పార్టీల ఐఖ్యతను తీసుకురావడానికి ఆచరణలోకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు.సిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పది మందిలో చైతన్యం తీసుకొస్తూ సుగుణమ్మ ఉద్యమాలను నడిపించారని గుర్తు చేశారు. సుగుణమ్మను 15 రోజుల క్రితం సిపిఐ నాయకులు రత్నాకర్ కలిసి తాను పరామర్శించానని, ఆ రోజు ఆమెతో మాట్లాడిన చివరి మాటలను పల్లా వెంకట్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఏ ఆశయంతో భూస్వామ్య కుటుంబం నుంచి సుగుణమ్మ వచ్చిందో,ఆ ఆశయ సాధన దిశగా మునుముందు పనిచేస్తామన్నారు. మహిళా ఉద్యమాలు తగ్గుతున్నాయని, కొత్తగా యువత ముందుకు రావడం లేదని, ఉద్యమాలను ముందుకు తీసుకుపోయేందుకు కార్యచరణ చేపట్టాలని సుగుణమ్మ తన చివరి క్షణం వరకు ఎంతో తపన పడ్డారని పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.

సి.ఆర్ ఫౌండేషన్ కోశాధికారి వి.చెన్నకేశవరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, సిపిఐ సీనియర్ నాయకురాలు ప్రేమ్ సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి, సి.ఆర్ ఫౌండేషన్ పాలిక్లినిక్ డైరక్టర్ డాక్టర్ కె.రజని, ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నేదునూరి జ్యోతి, సుగుణమ్మ కూతురు డాక్టర్ శాకమూరి శోభ, కుమారులు డాక్టర్ శాకమూరి రవి, శాకమూరి రమేష్, సుగుణమ్మ సంరక్షకులు జిలాని తదితరులు సుగుణమ్మ ఉద్యమ చరిత్రను గుర్తు చేశారు. ఆమె ఆశయాల సాధన కోసం మునుముందు ఉద్యమాలను బలోపేతం చేస్తామన్నారు. అంతకుముందు సుగుణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నేతలు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ ఎమ్మెల్సీ పి.జె చంద్రశేఖర్ సిపిఐ సీనియర్ నాయకురాలు డాక్టర్.బి.వి.విజయలక్ష్మి, సి.ఆర్ ఫౌండేషన్ మహిళా సంక్షేమ కేంద్రం డైరక్టర్ జె.కల్పన, ఎన్ఆర్ఆర్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా.టి. సురేష్, సభ్యులు కె. జ్యోస్నా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఇందిర పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలోని ఖాళీ స్థలాలను నిరుపేదలకు ఇవ్వాలి....

### ఉన్నోళ్లకే ఇండ్లు... లేనోళ్లకు పూరి గుడిసెల...?

### ప్రభుత్వ స్థలాలను ఓట్ల కోసం వాడుకున్న కార్పొరేటర్లు....



**రంగారెడ్డి జూన్ 29 నేటి సత్యం న్యూస్ ప్రతినిధి:** గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిరుపేదల కోసం రాజీవ్ గృహకల్ప పేరిట ఇండ్లు నిర్మించి ఉన్నవారికి కేటాయించిందని సిపిఐ పార్టీ పాపి రెడ్డి కాలనీ కార్యదర్శి రాజు పేర్కొన్నారు, 2009లో ఇదే ఇండ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్న వారు సకాలంలో రాకపోవడంతో అవే ఇండ్లలో కొంతమంది అక్రమించుకొని విక్రయించినట్లు సమాచారం అందిందని స్పష్టంగా చెప్పవచ్చన్నారు, ఇదే అదునుగా భావించిన తెరాస కార్పొరేటర్లు నాయకులు, నిరుపేదలు నివాసం ఉండే ఇండ్లను అక్రమంగా ఒక్కొక్కరు నాలుగు ఇండ్ల వరకు అక్రమించుకున్నట్లు తమ పార్టీ దృష్టికి వచ్చిందని రాజు తెలిపారు, ఒక్క దేశం కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ఇతర దేశాల నుండి ఇక్కడే స్థిరంగా ఉండి ప్రభుత్వ ఇండ్లను కొనుగోలు చేసి అదనంగా కట్టడాలు కట్టడంతో వాహనాలకు పార్కింగ్ స్థలాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిసిందన్నారు, ఈ వ్యవహారాన్ని మొత్తం టిఆర్ఎస్ కార్పొరేటర్లు ఓట్ల కోసం ఉపయోగించిన వ్యవహారం అని స్పష్టంగా తెలిసిందన్నారు, గత కాంగ్రెస్ సీనియర్ పార్టీ నేతలు ఈ వ్యవహారం జరుగుతున్న చూసి చూడనట్లు ఊరుకున్నామని పిల్లికి బిచ్చంపేట నివాళులు కూడా అక్రమణాలకు దారితీసారన్నారు, గత 15 సంవత్సరాల పాటు ప్రభుత్వ ఇండ్లు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని అదనంగా నిర్మించిన ఇండ్లను నిరుపేదలకు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు, అలాగే మొండి వైఖరి ప్రదర్శిస్తే హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్ని వివరాలు తెలిపి ప్రభుత్వ భూమిని కబ్జాక గురిచేసిన కార్పొరేటర్, వార్డు మెంబర్లు, చోటామోటా లీడర్లపై ఇక చర్య తీసుకోక తప్పదని భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం ఆగదని పాపి రెడ్డి కాలనీ కార్యదర్శి రాజు హెచ్చరించారు, ఎక్కడ చూసినా కబ్జాలు, నడిరోడ్లపై పార్కింగ్ స్థలాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసి నడవడానికి మార్గాలు లేకుండా చేసిన ఘనత కార్పొరేటర్కు దక్కిందని ఆయన దుయ్యబట్టారు, కార్పోరేటర్ తీరు మార్చుకొని అక్రమంగా నిర్మించిన ఇండ్లను నిరుపేద ప్రజలకు ఇవ్వాలని లేని పక్షంలో రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి ఎమ్మార్వో, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేయడమే కాకుండా అధికారులను పిలిపించి ఈ వ్యవహారాన్ని కనులకు కట్టే విధంగా చూపిస్తామని అన్నారు, ప్రభుత్వ భూముల పైన కన్ను పడితే సిపిఐ పార్టీ ఊరుకోదని ఉద్యమాలతో సిద్ధమై ఢిల్లీ వరకు పోరాడే సత్తా ఒక కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గ కార్యదర్శి కే రామకృష్ణ ఆధ్వర్యంలో పేదల ఇండ్ల పైన ఉద్యమాలు, రిలే నిరాహార దీక్షలు చేస్తేనే అక్రమంగా నిర్మించుకున్న వారి డొంకంతా కదులుతుందన్నారు, ఎవరో కట్టుకోమని చెప్పినంత మాత్రాన తలకాయలు ఊపితే సరిపోదని ముందు జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యులు తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు చాలా ఉందన్నారు,

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




### జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాపిత సమ్మెను విజయవంతం చేయండి

### ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి

### ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ

**నేటి సత్యం. చేవెళ్ల. జూన్ 28** కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మికులకు నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని జులై 9 వ తేదీన దేశవ్యాపిత సమ్మెను విజయవంతం చేయాలని ఈరోజు చేవెళ్లలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల పైన రైతుల పైన దాడి మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ముకాస్తూ నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తున్నాడని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పనంగా అప్పజెప్పడం జరుగుతుందని కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలు పోయి 12 గంటల పని దినాలు రావడం జరుగుతుందని మోడీ ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దానికి అనుగుణంగా కార్మికుల యొక్క జీతభత్యాలు పెరగడం లేదని పెద్ద నోట్ల రద్దు జిఎస్టి తీసుకురావడం వల్ల అనేక రకాల చిన్న మధ్యతరహా పరిశ్రమలు మూతపడి వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని వారి జీవనం అస్తవ్యస్తంగా మారిపోయిందని దానికి కారణం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వమే అందుకే జూలై 9 వ తేదీన దేశవ్యాపిత సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు అన్ని ఒకే తాటిపైకి వచ్చాయని ఈ సమ్మెలో కార్మికులు కర్షకులు ప్రజలు రైతులు పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు వేలాది అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల బిఓసి జిల్లా కార్యవర్గ సభ్యుడు జయ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

RNI : TGTEL/25/A1015

నేటి సత్యం

సోమవారం 30 జూన్ 2025

# దేవుళ్ళు(అధికారులు) వరం ఇచ్చినా..! పూజారి మంత్రి జూపల్లి కరుణించుటలేదు...

**కొల్లాపూర్, జూన్ 29(నేటి సత్యం ప్రతినిధి: యస్. పి. మల్లికార్జున సాగర్)** దేవుళ్ళు ( ప్రభుత్వ అధికారులు) వరమిచ్చినా..!పూజారి (కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు) కరుణించుటలేదని గత 30 ఏళ్లుగా కొల్లాపూర్ కు ఎమ్మెల్యేగా మంత్రిగా వరుసగా ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గంలోని జర్నలిస్టులకు ప్రభుత్వ పరగా ఇండ్ల నిర్మాణా స్థలాలను ప్రభుత్వపరంగా పక్కా గృహ నిర్మాణాలను మంజూరు చేయించడం లేదని టి డబ్ల్యూ జె ఎఫ్ నగర్ కర్నూల్ జిల్లా నాయకులు ఎస్పీ మల్లికార్జున సాగర్ విమర్శించారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టులకు పక్క గృహ నిర్మాణ స్థలాలను మంజూరు చేయాలని ప్రభుత్వ పరంగా పక్కా గృహ ల ను మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తున్నారు

ఇట్టి నిరాహార దీక్ష శిబిరంలో ఆదివారం రోజు మల్లికార్జున సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు అల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయుటకై చౌటబెట్ల గ్రామ శివారులోని సర్వే నెంబర్ 72 లోని ఒక ఎకరా 20 గుంటల భూమిని 2023లో సేకరించి అందుకు సంబంధించిన ప్రొసీడింగును కూడా విడుదల చేసి ఉన్నారని ఆయన తెలియజేశారు.

అయితే ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు రావడంతో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడినది.

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కొల్లాపూర్ అసెంబ్లీ స్థానంలకు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కొల్లాపూర్ ఎమ్మెల్యేగా ఐదవ సారి ఎన్నికై తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పదవి చేపట్టారు.

అయితే ఎన్నికలకు ముందు తాను గత 25 సంవత్సరాలలో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఎలాంటి సహాయం చేయలేక పోయాను అని, అందుకు జర్నలిస్టులందరూ కలిసి తనను ఓడించారని, అందుకు జర్నలిస్టులందరూ తనని క్షమించాలని ఈసారి ఎన్నికలలో గెలిస్తే గేలిసిన వెంటనే కొల్లాపూర్ లోని జర్నలిస్టులందరికీ పక్కా గృహ నిర్మాణ స్థలాలను మంజూరు చేయిస్తానని ఎన్నికలకు ముందు అప్పటి మాజీ మంత్రి కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు జూపల్లి కృష్ణారావు జర్నలిస్టుల ముందు ఉగాల ఏడుపులు ఏడ్చారని ఎన్నికలు జరిగిన తర్వాత కొల్లాపూర్ ఎమ్మెల్యేగా ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన జూపల్లి కృష్ణారావు ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇచ్చిన మాటను మరిచిపోయి ప్రస్తుతం జర్నలిస్టులు తమకు ప్రభుత్వ పరంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని గత ఐదు రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

. నిద్ర పోతున్న వారిని తట్టి లేపొచ్చు కానీ నిద్రపోతున్నట్లు నటిస్తూ ప్రజలను మోసం చేసే వారిని ముళ్ళు కర్రతో పొడిచిన వారు లేవరు చూడరు అని అందుకు ప్రత్యక్ష నిదర్శనం కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావే అని మల్లికార్జున సాగర్ విమర్శించారు.







ఎందుకంటే గత 25 ఏళ్లుగా కొల్లాపూర్ కు ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా కొనసాగుతూ వస్తూ ప్రస్తుతం కొల్లాపూర్ ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న జూపల్లి కృష్ణారావుకు కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా ఇండ్ల నిర్మాణాలను ఇండ్ల నిర్మాణాలకు స్థలాలను పంపిణీ చేయడం చిటికెలో పని.

అయినా కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు తన 30 ఏళ్ల కొల్లాపూర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇండ్ల నిర్మాణ స్థలాలను మంజూరు చేయాలని సోయి లేకుండా ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదంటే మంత్రి జూపల్లి కృష్ణారావు సాధారణ బ్యాంకు ఉద్యోగిగా ఉండి రాజకీయ నాయకుడిగా ప్రవేశించిన నాటి నుండి తన రాజకీయ ఎదుగుదలకు తన ఉనికిని ప్రజలకు చేరేందుకు కృషిచేసిన కొల్లాపూర్ జర్నలిస్టులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం ఏరు దాటే అంతవరకు ఓడ మల్లయ్య ఏరు దాటిన తర్వాత బోడి మల్లయ్య అన్న చందముగా మంత్రి జూపల్లి కృష్ణారావు జర్నలిస్టుల పట్ల వహిస్తున్న పోకడలు ఉన్నాయని మల్లికార్జున సాగర్ విమర్శించారు.

ఒకనాడు సాధారణ బ్యాంకు ఉద్యోగిగా ఉన్నతనను కొల్లాపూర్ ఎమ్మెల్యేగా ఆరు పర్యాయాలు గెలిపిస్తూ రాష్ట్ర మంత్రిగా కొనసాగేందుకు తనకు సహకరించిన కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఇళ్ల స్థలాలు మంజూరు చేయకుండా నిర్లక్ష్యాలకు నిరాశా నిస్పృహలకు లో నైన కొల్లాపూర్ లోని జర్నలిస్టులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు జర్నలిస్టులమైన తమకే ఇండ్ల స్థలాలు మంజూరు చేయక నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలకు నీకేమి మేలు చేస్తారని నినాదంతో జర్నలిస్టులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు వ్యతిరేకంగా స్థానిక సంస్థలలో జూపల్లి వర్గ నేతలను ప్రజల మద్దతు ఓడించడానికి ఇప్పటినుండే కార్యాచరణ రూపొందించుకుంటున్నట్లు మల్లికార్జున సాగర్ తెలియజేశారు.

. ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు గతంలో తాను జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం సేకరించి ఉన్న సర్వే నెంబర్ 72 లోని ప్రభుత్వ స్థలాలను కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ప్రభుత్వ గృహ నిర్మాణాలకు స్థలాలను మంజూరు చేయాలని అలాగే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకము ద్వారా జర్నలిస్టులు ఇల్లు నిర్మించుకునేందుకు తగిన ఆర్థిక సహాయాలు ప్రభుత్వపరంగా అందేందుకు కృషి చేయాలని లేదంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ లోని జర్నలిస్టుల తరపునుండి సహాయ నిరాకరణలను ఎదుర్కోవలసి వస్తుందని కొల్లాపూర్ లోని జర్నలిస్టులు కృత నిశ్చయంతో ఉన్నారని టీ డబ్ల్యూ నాగర్ కర్నూలు జిల్లా నాయకులు ఎస్పీ మల్లికార్జున సాగర్ మంత్రి జూపల్లి కృష్ణారావును విజ్ఞప్తితో కూడిన హెచ్చరికలను చేశారు.

కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇండ్ల నిర్మాణాల కొరకు గృహ నర్మాణ స్థలాలను మంజూరు చేయాలని గత ఐదు రోజులుగా జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలను జర్నలిస్టులకు ఇండ్ల నిర్మాణ స్థలాల మంజూరు చేసేంతవరకు కొనసాగిస్తామని అవసరమైతే తమ ఉద్యమాలను తీవ్రతరం చేసి కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు కొరిలాపూర్ లోని జర్నలిస్టుల ఐక్యమత్యబలమును మంత్రి జూపల్లి కృష్ణారావుకు గుర్తు చేయక తప్పదు అని కొల్లాపూర్ జర్నలిస్టుల తరపున ఎస్పీ మల్లికార్జున సాగర్ మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తు చేశారు.

# కొల్హాపూర్ చెప్పులను కాపీ కొట్టిన ఇటాలియన్ సంస్థ ప్రాడా

కొల్హాపూర్ చెప్పులు..చెప్పే కదా అని లైట్ తీసుకొవద్దు. ఇప్పుడిది ఇంటర్నేషనల్ లెవల్లో దుమ్మురేపుతోంది. మన దగ్గరే పుట్టింది. మన దగ్గరే బ్రాండింగ్ అయింది. కానీ ఇటాలియన్ ఫ్యాషన్ షోల్లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. ప్రాడ అనే సంస్థ మన కొల్హాపూర్ చెప్పు డిజైన్‌ను కాపీ చేసి మిలన్ ఫ్యాషన్‌షోలో ప్రదర్శించింది. మన సాంస్కృతిక జీవనంలో భాగమైన కొల్హాపూర్ చెప్పులను కాపీ కొట్టడంపై ఇప్పుడు వివాదం రేగుతోంది. సోషల్ మీడియా వేదికగా ప్రాడా కంపెనీపై విమర్శల వాన కురుస్తోంది.

%కొల్హాపూర్ చెప్పులు.. మన సాంస్కృతిక సంపద. భారతీయ సాంప్రదాయ హస్తకళలలో ఒక ముఖ్యమైన భాగం. మహారాష్ట్రలోని కొల్హాపూర్ ప్రాంతంలో సాంస్కృతిక వారసత్వంగా వచ్చిందీ వృత్తి. 12వ శతాబ్దంలో స్థానిక చర్మకారులు సాంప్రదాయ పద్ధతులతో చెప్పులను తయారు చేశారు. మొదట్లో వీటిని రాజులు, రాణులు, సైనికుల కోసం తయారు చేసేవారు. ముఖ్యంగా చంబార్ సమాజం ఈ తరహా చెప్పులను తయారు చేసేది. కొల్హాపూర్, సాంగ్లీ, సతారా వంటి ప్రాంతాల్లోని గ్రామీణ చర్మకారులు తమ కళను శతాబ్దాలుగా కొనసాగించారు.


కొల్హాపూర్ చెప్పుల ప్రత్యేకత చూస్తే
%తయారీ ప్రక్రియ పూర్తిగా చేతితోనే జరుగుతుంది.
గేదె లేదా ఆవు తోలుతో తయరా చేస్తారు.
చర్మాన్ని సహజ పద్ధతుల్లో శుద్ధి చేయబడుతుంది.
సహజ రంగులు ఉపయోగిస్తారు
గోధుమ రంగు, బంగారు రంగు వాడతారు
కొన్ని సందర్భాల్లో, కుంకుమను కూడా ఉపయోగిస్తారు
చెప్పుల నాణ్యత కోసం బలమైన నూలు దారం వాడతారు
కొన్ని డిజైన్లలో బంగారు, వెండి రంగు దారాలతో అలంకరిస్తారు
ఒక చెప్పు తయారు చేసేందుకు రెండు మూడురోజుల సమయం
2019లోజీయోగ్రాఫికల్ ఇండికేషన్- %+×%ట్యాగ్ వచ్చింది



జియోగ్రాఫికల్ ఇండికేషన్..%+×%ట్యాగ్ అంటే అదో పేటెంట్ . అది పొందిన ఏ వస్తువైనా%ొ%మరొకరు అనుకరించడానికి వీల్లేదు. కానీ ప్రాడా సంస్థ యధేచ్చగా కొల్హాపూర్ చెప్పులను కాపీ కొట్టింది. మహారాష్ట్రలో వివాహాలు, ఉత్సవాలు, సాంప్రదాయ కార్యక్రమాలలో ఈ చెప్పులు ధరించడం సంప్రదాయంగా వస్తోంది. పురుషులు, మహిళలు వీటిని సాంప్రదాయ దుస్తులతో ధరిస్తారు. కొల్హాపూర్ చెప్పులు సౌకర్యవంతమైనవి, మన్నికైనవి కావడంతో చాలా ప్రసిద్ధి చెందాయి. అయితే ఈమధ్య మిలన్‌లో జరిగిన ప్రాడా స్ప్రింగ్ ఫ్యాషన్ షోలో కొల్హాపూర్ చెప్పుల డిజైన్‌ను పోలిన చెప్పులు ప్రదర్శించారు. ప్రాడా అనే ఇటాలియన్ ఫ్యాషన్ బ్రాండ్, తమ కలెక్షన్‌లో "లెదర్ ఫ్లాట్ శాండల్స్" పేరుతో వీటిని షోకేస్ చేసింది. ఇప్పుడిదే వివాదాస్పదంగా మారింది ధరల విషయంలోనూ పెద్ద చర్చ జరుగుతోంది. శాండల్స్ ధర రూ.99వేలు నుంచి రూ.1.2 లక్షలు ఉండగా.. మన దగ్గర రూ.300 నుంచి రూ.3వేల మధ్య మాత్రమే ఉంది.ప్రాడా ఫ్యాషన్ షోపై సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. కొల్హాపూర్ చెప్పులు భారతీయ వారసత్వంలో భాగమని, వాటిని కేవలం "లెదర్ శాండల్స్" అని పిలవడం సాంస్కృతిక దోపిడీ అంటూ ప్రాడాపై విరుచుకుపడుతున్నారు నెటిజన్స్ . దీనిపై పెద్ద ఎత్తున వివాదం రేగుతోంది. కొల్హాపూర్ చెప్పులనే కాపీ చేశామని ప్రాడా కూడా ఒప్పుకుంది. కానీ క్రెడిట్ ఇవ్వకపోవడంపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పైగా మన దగ్గర 300విలువ చేసే చెప్పులను లక్షరూపాయలకు అమ్మడంపైనా ప్రాడాపై విమర్శలు వస్తున్నాయి. ఇది సాంస్కృతిక దోపిడీగా చూడాలంటూ కొల్హాపురి చెప్పుల తయారీ దారులు మహారాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఊబకాయానికి మరో కొత్త మందు.. ఒక్క ఇంజెక్షన్‌తో 100 కేజీల బరువు ఇట్టే కరిగిపోతుంది..! ధరెంతంటే?

ప్రస్తుతం ఈ మెడిసిన్ అన్ని అనుమతులతో అందుబాటులోకి వచ్చేసిందని చెప్పారు. ఈ నెలాఖరులోగా ఫార్మా దుకాణాల్లోనూ లభిస్తుందని చెప్పారు. అధిక బరువుతో బాధపడుతూ, ఊబకాయం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఈ మందు మంచి ఫలితాలనిస్తుందని చెప్పారు. ఇక ఈ మందు వాడకం విషయానికి వస్తే.. ఈ మెడిసిన్ వారానికి ఒకసారి ఇంజెక్షన్ రూపంలో తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.%ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఊబకాయం, అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. బరువు తగ్గడానికి నానా తంటాలు పడుతుంటారు. కొందరు సులభంగా, వేగంగా సమస్య పరిష్కారం కోసం చూస్తుంటారు. దీని కారణంగానే మార్కెట్ కొవ్వు తగ్గించే మాత్రలు, సప్లిమెంట్లు, పౌడర్లు, ఇంజెక్షన్లు విచ్చలవిడిగా అందుబాటులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే భారతదేశ మార్కెట్లోకి అడుగుపెట్టింది అధిక బరువును తగ్గించే మందు. డెన్మార్క్‌కు చెందిన నోవో నార్డిస్క్ అనే ఫార్మా కంపెనీ వెగోవీ అనే కొత్త మెడిసిన్‌ని భారత మార్కెట్లోకి విడుదల చేసింది. నోవో నార్డిస్క్ జూన్ 24న భారతదేశంలో బరువు తగ్గించే మందు వెగోవీని ప్రారంభించింది. నోవో నార్డిస్క్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విక్రాంత్ శ్రోత్రియా మంగళవారం ఈ మెడిసిన్‌ని విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం ఈ




మెడిసిన్ అన్ని అనుమతులతో అందుబాటులోకి వచ్చేసిందని చెప్పారు. ఈ నెలాఖరులోగా ఫార్మా దుకాణాల్లోనూ లభిస్తుందని చెప్పారు. అధిక బరువుతో బాధపడుతూ, ఊబకాయం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఈ మందు మంచి ఫలితాలనిస్తుందని చెప్పారు.

ఇక ఈ మందు వాడకం విషయానికి వస్తే.. ఈ మెడిసిన్ వారానికి ఒకసారి ఇంజెక్షన్ రూపంలో తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. దీని ధరలు డోసును బట్టి మారుతూ ఉంటాయని అన్నారు. 0.25 ఎంజీ, 0.5 ఎంజీ, 1 ఎంజీ డోసుల ధర నెలకు రూ. 17,345 (వారానికి రూ. 4,366) ఉంటుంది. 1.7 ఎంజీ డోసుకు నెలకు రూ. 24,280బీ 2.4 ఎంజీ డోసుకు నెలకు రూ. 26,015 ఖర్చవుతుందని స్పష్టం చేశారు.

## వికలాంగులకు ఉచిత శిక్షణ...



**గన్నేరువరం, నేటి సత్యం న్యూస్: జూన్ 29 (రమేష్ రిపోర్టర్):** యూత్ 4 ఫౌండేషన్, సంస్థ సహకారంతో దివ్యాంగులకు కరీంనగర్ జిల్లాలోని ఎనిమిది మండలాలలో ఉచిత శిక్షణ, ఇవ్వనున్నట్లు సంస్థ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మొహమ్మద్ షాహిద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ .టైలరింగ్. ఎలక్ట్రిషన్. ప్లంబింగ్. బ్యూటిషన్ తదితర కోర్సుల్లో 30 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు.. కోర్సు పూర్తి చేసిన దివ్యాంగులకు సర్టిఫికెట్ అందజేస్తామని, కేవలం దివ్యాంగు లే ఈ కోర్సులో శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి యూత్ 4 ఫౌండేషన్ శిక్షణ కేంద్రంలో సంప్రదించాలన్నారు. గన్నేరువరం,తిమ్మాపూర్, చిగురుమామిడి, సైదాపూర్ మండలాలలో సంప్రదించాల్సిన నెంబర్ 9281152803, అలాగే రామడుగు,చొప్పదండి,మానకొండూర్, కొత్తపల్లి, మండలాలలో 9281152806, ద్వారా సంప్రదించవచ్చన్నారు.

## లోయరు మానేరు డ్యామ్ లో చేపల వేటకు వెళ్లిన జాలారు గల్లంతు



**గన్నేరువరం, నేటి సత్యం న్యూస్ :జూన్ 29 (రమేష్ రిపోర్టర్)** గన్నేరువరం మండలం మైలారం గ్రామానికి చెందిన గువ్వ రవి అనే వ్యక్తి వయసు 43 ఆదివారం మధ్యాహ్నం చేపల వేటకు లోయర్ మానేరు డ్యామ్ కు వెళ్ళగా అకస్మాత్తుగా గాలి రావడంతో తెప్ప అదుపుతప్పి ఒడ్డుకు కొట్టుకపోయిందని, అక్కడున్న స్థానికులు చూసి దగ్గరవెల్లగా తే ప్ప దూరం వెళ్ళిపోయిందని తెలిపారు. ఈ క్రమంలో రవి నీటిలో మునిగిపోయాడు వెంటనే అక్కడ ఉన్న స్థానికులు మిగతా జాలర్లకు తెలియజేశారు. వారు సంఘటన స్థలానికి చేరుకొని గాలిపు చర్యలు చేపట్టారు. రవికి భార్య,కొడుకు, కూతురు ఉన్నారు. గల్లంతైన అతడి కోసం జాలర్లు గాలింపు కొనసాగిస్తున్నారు.

## పురుగుల మందు తాగి మహిళా ఆత్మహత్య...



**గన్నేరువరం, నేటి సత్యం న్యూస్: జూన్ 29 (రమేష్ పోర్టర్):** గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన రామగోని వీరవ్వ ఆమె వయసు 60 సంవత్సరాలు భర్త మల్లయ్య , అను ఆమె గత కొంతకాలంగా తనకు ఆరోగ్య సమస్యలు ఉండి అట్టి ఆరోగ్య సమస్యలను భరించలేక తేదీ 28-06-2025 నాడు పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం మృతురాలి బంధువులు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తీసుకొని వెళ్లి చికిత్స చేపిస్తుండగా శనివారం రాత్రి చనిపోయినది. మృతురాలి కూతురు ఆగు మార్కం గౌతమి యొక్క ఫిర్యాదు మేరకు ఎస్సై నరేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 90 డిగ్రీస్ వంతెన.. ఇంజనీర్లపై ప్రభుత్వం చర్యలు.. ఏంతమందిని సస్పెండ్ చేసిందంటే?

మధ్యప్రదేశ్‌లో ఇటీవల 90 డిగ్రీల మలుపుతో నిర్మించిన ఓ రైల్వే బ్రిడ్జ్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం అందరికీ తెలిసిందే. అయితే తాజాగా ఈ బ్రిడ్జ్‌కు నిర్మాణానికి పనిచేసిన సుమారు ఏడుగురు ఇంజనీర్లను సస్పెండ్ చేస్తూ మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరో అధికారిపై శాఖాపరమైన చర్యలకు ఆదేశించిందిఇటీవల మధ్యప్రదేశ్‌లో నిర్మించిన ఓ రైల్వే బ్రిడ్జి దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఆ బ్రిడ్జ్ నిర్మాణం సాధారణ రైల్వే బ్రిడ్జ్‌ల నిర్మాణానికి భిన్నంగా 90 డిగ్రీల మలుపుతో నిర్మించడమే. ఈ బ్రిడ్జిని %ూ% ఆకారంలో నిర్మించడంతో ప్రారంభానికి ముందే దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగవైరల్ అయ్యాయి. దీంతో ఈ బ్రిడ్జ్ నిర్మాణంపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో అధికారులు బ్రిడ్జ్ ప్రారంభోత్సవాన్ని నిలిపివేశారు.

కాగా ఇక బ్రిడ్జ్ నిర్మాణ విషయం ప్రభుత్వం దృష్టికి చేరడంతో స్థానిక ప్రజాప్రతినిథులతో పాటు అధికారులపై ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బ్రిడ్జ్ నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని భావించిన ప్రభుత్వం తాజాగా బ్రిడ్జి నిర్మాణం కోసం పనిచేసిన ఏడుగురు ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరో విశ్రాంత చీఫ్ ఇంజినీర్‌పై శాఖాపరమైన విచారణకు ప్రభుత్వం ఆదేశించింది.

ఇక వ్యవహారంపై స్వయంగా సీఎం మోహన్ యాదవ్ స్పందిస్తూ..బ్రిడ్జ్ నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు బ్రిడ్జ్ నిర్మాణంపై విచారణకు కూడా ఆదేశించినట్టు తెలిపారు. అంతే కాకుండా బ్రిడ్జ్ నిర్మాణ ఏజెన్సీ, డిజైన్ రూపొందించిన కన్సల్టెంట్‌లను బ్లాక్‌లిస్టులో ఉంచినట్టు ఆయన తెలిపారు. ఈ బ్రిడ్జిని పునరుద్ధరించేందుకు మరో కమిటీ ఏర్పాటు చేసినట్టు కూడా ఆయన తెలిపారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
సోమవారం 30 జూన్ 2025


# మిసిమి జడకు పసిమి తళుకు



మిసిమి జడకు పసిమి తళుకు ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ఇక్కడ కండ్లను కట్టిపడేసేలా కనిపిస్తున్నది కిషన్‌దాస్ జువెలరీ సంస్థ రూపొందించిన మేలిమి బంగారు జడ.

బర్మీస్ రూబీ, పోల్కీలను జతచేసిన ఈ జడకు చివర జడకుచ్చులు అందంగా వేలాడేలా రూపొందించారు. మీనం ఆకృతిలో వచ్చే డిజైన్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. దానిపైన పచ్చలు, కెంపులు, పోల్కీలు పొదిగి చేసిన జడబిళ్లకు రెండు వైపులా ముత్యాలసరాలు ముగ్ధంగా అమరిపోయాయి. ఎంబ్రాయిడరీ చేసిన ఆఫ్‌వైట్ రంగు చీర రితికా మీర్‌చందానీ కలెక్షన్‌లోనిది.

# వేణుగానం జయప్రదం



వేణుగానం జయప్రదం రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది.. రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది..ఇంటి పనుల్లో తలమునకలైన ఆ గృహిణికి ఇంపైన వేణుగానం వినిపించింది. తను కూడా గాయని కావడంతో ఆ వాద్య సంగీతాన్ని మనసారా ఆస్వాదించింది. 'ఎవరిదో ఈ మురళీ గానం..' అనుకుంటూ తలతిప్పి చూసింది. తన కళ్లను తానే నమ్మలేకపోయింది. ఎదురుగా కూతురు.. జయప్రద. చేతిలో వేణువు. స్వరానికి తగ్గట్టు పిల్లనగ్రోవిని పలకరిస్తున్న ప్రాణవాయువు. అప్పటికి జయ వయసు పన్నెండు. జయప్రదా రామమూర్తి కుటుంబీకులు కర్ణాటకలోని బళ్లారి ప్రాంతానికి చెందినవారు. తాతల కాలంలోనే హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తండ్రి వెంకటరమణ రామమూర్తి భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిస్ట్. తల్లి ప్రేమా రామమూర్తి సంగీత విద్వాంసురాలు. ఇంట్లో కర్ణాటక సంగీతం మారుమోగేది. తండ్రి శాస్త్రవేత్త కావడంతో అనేకానేక విషయాల మీద లోతైన చర్చలు జరిగేవి. కాబట్టే, 'ఫ్లూటిస్ట్ కాకపోయి ఉంటే కచ్చితంగా ఐఏఎస్ అధికారిని అయ్యేదాన్ని' అంటారు జయప్రద. వేణుగానం మీద మక్కువతో, పాకెట్ మనీలో నుంచి రూ.60 ఖర్చుపెట్టి ఫ్లూట్ కొనుక్కున్నారు జయప్రద. తొలిరోజుల్లో సొంతంగానే సాధన చేసినా.. ఆ తర్వాత నటేషన్ రమణి దగ్గర శిష్యరికం చేశారు. హరిప్రసాద్ చౌరాసియా సమక్షంలో కొంతకాలం సాధన చేశారు.

**సంగీతమా? చదువా?**

ప్రతి మనిషి జీవితంలో ఎత్తుపల్లాలు ఉంటాయి. గడ్డుకాలం వచ్చి తీరుతుంది. జయప్రద కూడా అలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు. తండ్రి అకాల మరణం ఆ కుటుంబంలో ఓ పెద్ద కుదుపు. చదువు, వేణుగానం.. ఏదో ఒకటి ఎంచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఐఏఎస్ ఆలోచనకు స్వస్తి పలికారు. సంగీతాన్ని కెరీర్‌గా ఎంచుకున్నారు. 'ఏదైనా సాధించాలనుకుంటే మనసులో గట్టిగా సంకల్పించుకుంటే సరిపోతుంది' అనే మాట జయప్రద విషయంలో నిజమైంది. గొప్ప ఫ్లూటిస్ట్‌గా పేరు తెచ్చుకోవాలనేది ఆమె లక్ష్యం. అందుకు అనుక్షణం శ్రమించారు. కఠోర సాధన చేశారు. వందలాది ప్రదర్శనలిచ్చారు. అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ ఓసారి టెలివిజన్‌లో జయప్రద వేణుగానాన్ని తిలకించారు, ఆలకించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ద్వారా జయప్రదను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించారు. కచేరీ పెట్టించారు. 'ఎప్పటికైనా నువ్వు గొప్ప వేణుగాన విద్వాంసురాలివి అవుతావు' అంటూ ప్రశంసించారు.

**సినిమాల్లోకి..** దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన 'ఓం నమో వేంకటేశాయ' సినిమా ద్వారా జయప్రద వెండి తెర ఫ్లూటిస్ట్‌గా పరిచయం అయ్యారు. ఆ తర్వాత మరిన్ని అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. 'బాహుబలి-2', 'వకీల్‌సాబ్' వంటి పెద్ద సినిమాలకూ పనిచేశారు. త్వరలోనే, సంగీత దర్శకుడు కోటి నేతృత్వంలో ఓ ప్రాజెక్టు కోసం పని చేయనున్నారు. తన వేణుగాన ప్రస్థానంలో జయప్రద ఎన్నో రికార్డులు సాధించారు. ఆమె ఇరవై రకాల ఫ్లూట్స్ వాయించగలరు. స్వరాల నాణ్యత వేణువు పైనే ఆధార పడుతుంది. కాబట్టే అస్సాం, బొంబై, చెన్నై, బెంగళూరు నుంచి వేణువులు తెప్పించుకుంటారు. అన్నమయ్య లక్ష గళార్చన కార్యక్ర మానికి గానూ.. ప్రపంచ రికార్డు నమోదు చేశారు. భారత సాంస్కృతి క శాఖ నుంచి నేషనల్ ఫెలోషిప్ కూడా అందుకున్నారు. కంచి పీఠం, శ్రీశైలం, గురువాయూర్, యాదాద్రి, వేములవాడ తదితర ఆధ్యాత్మిక క్షేత్రాలకు ఆస్థాన విద్వాంసురాలుగానూ ఉన్నారు జయప్రద.

**ప్రపంచ దేశాల్లో..** చదువుకునే రోజుల్లో ప్రపంచ పటంలో వివిధ దేశాల పేర్లు చూసి 'భూమి మీద ఇన్ని దేశాలున్నాయా? వీలైతే అన్నీ చుట్టేయాలి' అనుకునేవారు జయప్రద. ఆ కోరిక ఇప్పుడు నెరవేరింది. రష్యా, చైనా, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ప్రదర్శనలిచ్చారు. వేల కచేరీలు చేసినా.. ప్రతి కచేరీని తొలి ప్రదర్శనగానే భావిస్తారు. అంతే శ్రద్ధగా శ్రోతల్ని అలరిస్తారు. కొన్నివేల కరతాళ ధ్వనులు ఆమె వేణుగాన ప్రతిభకు సాక్ష్యాలుగా నిలిచాయి. తన దగ్గరికి వచ్చేవారికి ఆమె చెప్పే మాట ఒకటే.. 'వేణుగానాన్ని నేర్చుకోవాలనుకుంటే, ముందుగా ఆ కళను ప్రేమించడం మొదలుపెట్టండి. ఉపాధిలా కాకుండా ఒక ఉద్యమంలా స్వీకరించండి. సాధన చేస్తూనే ఉండండి'.

# రాతి యుగం నగలు నయా ట్రెండ్



రాతి యుగం నగలు నయా ట్రెండ్ నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి. నయా ఫ్యాషన్ అన్న పదం నగలకు కుదిరినంతగా మరి దేనికీ సరిపోదేమో. ఖరీదైన బంగారు ఆభరణాలైనా, పాకెట్ ఫ్రెండ్లీ ఫ్యాన్సీ నగలైనా.. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూనే ఉంటాయి. కొత్తకొత్త డిజైన్లతో కొంగొత్త రూపాల్లో దర్శనమిస్తూనే ఉంటాయి.

చూడగానే జిగేల్‌మనిపించే రాళ్ల నగలుకూడా ఇప్పుడు నయా లుక్‌లో కనిపిస్తున్నాయి. నగను డిజైన్ చేశాక రాళ్లు కూర్చడం కాదు, రాయిని ఎంచుకున్నాకే నగను డిజైన్ చేస్తారిక్కడ. బంగారం విషయమే తీసుకుంటే పచ్చ, కెంపు, ట్యాంజనైట్‌లాంటి విలువైన రాళ్లను ఉపయోగిస్తున్నారు. వాటి మీద స్వర్ణాన్ని అల్లికలా రూపొందించి, చిన్నచిన్న వజ్రాలు, అమెరికన్ డైమండ్లను పొదుగుతున్నారు. ఈ తరహా ఉంగరాలు రాణీవారి అంగులీకంలా చూడగానే ఆకట్టుకుంటాయి.

దాని మీద బంగారు తాపడంతో కళ్లను కట్టిపడేసేలా అలంకరించడం డిజైనర్ల పని. ఇదే తరహాలో కాలేజీ అమ్మాయిల కోసం ఏడీ స్టోన్, రైన్ స్టోన్, కలర్డ్ మార్బుల్, రెజిన్.. ఇలా రకరకాల రాళ్లతో ఫ్యాన్సీ నగలు రూపొందుతున్నాయి. ఈ మోడళ్లలో ఎక్కువగా సన్నటి గొలుసుకు తగిలించుకునేలా రంగురంగుల లాకెట్లు దొరుకుతున్నాయి. వాటికి తగ్గట్టు ఉంగరాలు, జుంకాలు కూడా వస్తున్నాయి.

# చట్టసభలో.. పట్టం




తొమ్మిది నెలలలో ఓ బిడ్డకు ప్రాణంపోయగల శక్తి స్త్రీకి ఉంది. కానీ, చట్టసభలలో ఆమె ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన బిల్లు మాత్రం మూడు దశాబ్దాలు గడిచినా చట్టరూపం దాల్చలేదు. మొత్తానికి గ్రహణం వీడింది. లోక్‌సభ ఆమోదం పొందింది. అయినా, మహిళ పాలన మనకు కొత్తేం కాదు. తరాలుగా తన నాయకత్వ ప్రతిభను నిరూపించుకుంటూనే ఉన్నదామె. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్‌లో మంత్రిగా కొలువైన అమృత కౌర్ నుంచి ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు చాలామంది మగువలు దేశానికి ప్రాతినిధ్యంవహించారు. ఇక విశ్వ మహిళలు ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, అంగ్‌సాన్ సూకీ, బెనజీర్ భుట్టో తమదైన ముద్రతో అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా దేశాధ్యక్షులను కూడా తలుచుకుని తీరాలి.

పాకిస్తాన్ నుంచి విడివడిన దేశం. ఛాందసం ఒకవైపు, మిలటరీ ప్రాబల్యం మరోవైపు.. అధికార పీఠం పీకనొక్కే ప్రయత్నం చేస్తున్న సందర్భం. ఈ సవాళ్లను తట్టుకుంటూనే 15 ఏళ్లుగా బంగ్లాదేశ్‌ను పాలిస్తున్న షేక్ హసీనాను తల్చుకుంటే చాలు, మహిళల నాయకత్వ సామర్థ్యం పట్ల మన అనుమానాలన్నీ పటాపంచలైపోతాయి. మిలటరీ తిరుగుబాటులో బంగ్లాదేశ్ జాతిపితగా భావించే తండ్రి ముజిబుర్ రెహమాన్‌ను, తల్లిని, కొడుకును, ముగ్గురు సోదరులను కోల్పోయింది. అయినా నిబ్బరంగా రాజకీయాల్లోకి దిగి, తండ్రి వారసత్వాన్ని చాటుకున్నది. తిరుగుబాట్లను తట్టుకుని తిరుగులేని నాయకురాలిగా నిలిచింది. ఆమెకు దీటుగా నిలిచింది కూడా మరో మహిళే.. ఖలీదా జియా! సమర్థ ప్రధానిగా దేశాన్ని గాడిన పెడుతున్నారు హసీనా.తైవాన్.. ఒక అతిచిన్న దేశం. ప్రచ్ఛన్న యుద్ధంలో, ప్రపంచశక్తుల అహంకారంతో నలిగిపోయిన ప్రాంతం. అయినా ఆ సంక్షోభాల మధ్య నిలదొక్కుకోవడమే కాకుండా ధనిక దేశంగా మారింది. ఈ మార్పును విశ్లేషకులు 'తైవాన్ మిరకిల్' గా పేర్కొంటారు. పక్కనే ఉన్న చైనా ఎప్పుడెప్పుడు తైవాన్‌ను ఆక్రమిద్దామా అని ఎదురుచూస్తూ ఉంటుంది. ఓ పసికూన ప్రపంచశక్తిని ఎదుర్కొని నిలబడి, ముందుకు సాగడం వెనుక ఆ దేశాధ్యక్షురాలు తాయ్ ఇంగ్ వెన్ ఉన్నారు. ఆమె తండ్రి ఓ ఆటో షాప్ యజమాని. తొమ్మిది మంది పిల్లల మధ్య సాధారణ జీవితం గడిపింది. అంచెలంచెలుగా ఎదుగుతూ, ఈ స్థాయికి చేరుకున్నది. దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, చైనా కవ్వింపులను నేర్పుగా ఎదుర్కొంటూ, అంతర్జాతీయ సమాజంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ%ా% ప్రపంచంలోని ప్రతిభావంతులైన నాయకుల జాబితాలో చోటు సంపాదించుకున్నది. వారసత్వంతోనే మహిళలు రాజకీయాల్లో విజయం సాధిస్తారనే అపోహను పటాపంచలు చేసింది.ప్రపంచ యుద్ధం తర్వాత ఫ్రాన్స్ కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొవిడ్ దెబ్బకైతే, నిలదొక్కుకోలేకపోయింది. ఈ విలాసదేశాన్ని ఇప్పుడు పేదరికం, నిరుద్యోగం అవహించాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని పదవిని చేపట్టిన ఎలిజబెత్ మీదే అందరి ఆశలూ! ఎలిజబెత్‌కు పదకొండేండ్లు ఉన్నప్పుడు.. ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ సంరక్షణలో పెరిగింది ఎలిజబెత్. బాగా చదువుకుని ప్రభుత్వ అధికారిగా పాలనకు దగ్గరైంది. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఐదేళ్లలోనే ప్రధాని పదవి చేపట్టింది. పరిపాలన దక్షతతో.. దేశపరిస్థితులను చక్కదిద్దుతూనే, మైనారిటీ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నది. మహిళా నాయకులు ఆర్థిక, రాజకీయ సంక్షోభాల్ని నిలువరించలేరనేవాదనను కొట్టిపారేస్తున్నది 2022లో ఫోర్బ్స్ పత్రిక 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన మహిళలు' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో తొలి పది స్థానాల్లో చోటు దక్కించుకున్న ఏకైక ప్రధాని జార్జియా మెలోని. ఇటలీ నేత. మహిళలు రాజకీయాల్లోకి అనుకోకుండా వస్తారే కానీ, ఆ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఎంచుకోరు అనే అభిప్రాయాన్ని కొట్టిపారేసే కెరీర్ తనది. కౌమారం నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్నది. 2022లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 'ఎవరిని నేతగా ఎంచుకోవాలి?' అనే విషయం మీద రోజుల తరబడి తర్జనభర్జన కొనసాగింది. దాన్ని దాటుకుని ప్రధాని పీఠాన్ని అందుకున్నది జార్జియా. కొవిడ్, అక్రమ వలసలు, డ్రగ్స్ లాంటి సమస్యల పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించింది. భారత్ సహా ఎన్నో దేశాలతో మంచి సంబంధాలు కొనసాగించింది. ఇటలీ తొలి మహిళా ప్రధాని కూడా జార్జియానే! ఓ చిన్న దేశం. ప్రపంచ రాజకీయాలను ఎదుర్కొని ముందుకు సాగడమే కష్టం. అందులోనూ చుట్టూ ఎన్నో వివాదాలు. ఇదీ సెర్బియా పరిస్థితి. వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ దేశం తన సరిహద్దుల్లోని కొసావా, బోస్నియా సమస్యలతో నలిగిపోతున్నది. వాటికి తోడు అటు అమెరికా, ఇటు రష్యా.. ఈ రెండూ కూడా సెర్బియా తమకే మద్దతు ఇవ్వాలని ఆశిస్తుంటాయి. ఇక కొవిడ్ ఓ కొత్త తలపోటు. ఈ నేపథ్యంలో తొలి మహిళా ప్రధానిగా గెలిచారు ఆనా. అంతేకాదు! స్వలింగ సంపర్కురాలిగా ప్రకటించుకొన్న అతికొద్ది మంది నాయకులలో తనూ ఒకరు. 2017లో పదవిని చేపట్టిన ఆనా ఎన్నో సంక్షోభాల నుంచి దేశాన్ని గట్టెక్కించారు. పార్టీ చేతిలో కీలుబొమ్మ అని ఎగతాళి చేసినా.. వ్యక్తిగతంగా, పాలనాపరంగా లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు.

ఆఫ్రికా.. ఆదిమ మానవుడి పుట్టిల్లు అని చెబుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో నిలదొక్కుకోలేకపోయింది. అణచివేత, బానిసత్వంతో చీకటి ఖండంగా మారింది. పేదరికం, నిరక్షరాస్యత లాంటి సమస్యలు ఎలాగూ ఉన్నాయి. వాటికి తోడు అనేక అంతర్గత అలజడులు ఆఫ్రికా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి.

# వినూత్న.. సృష్టికర్త!








నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. చదువుకునే రోజుల్లోనే పర్యావరణానికి హాని కలిగించని నగలు తయారు చేయాలనే ఆలోచన వచ్చింది సృష్టి ఘనావత్‌కు. అలా, దేశంలోనే మొదటి బయోజువెలరీ బ్రాండ్ స్థాపకురాలైంది. '..అది కూడా సహజ సిద్ధంగా దొరికేవి, ఎంత సేకరించినా తరిగిపోని వాటితోనే నగలు తయారు చేయాలని సంకల్పించాను. అందుకే నా మనసు పూలు, పండ్లు, గింజలు, సుగంధ ద్రవ్యాల్లాంటి వాటి మీదికి పోయింది. వీటిని నగల్లో ఎలా ఇమడ్చాలనే కోణంలో చాలా కసరత్తు చేశాను. ఇది ఆరంచెల ప్రక్రియ. చివరి దశలో.. ఎక్కువకాలం మన్నేలా కోటింగ్ ఇస్తాం.

చివరగా ఇరవై నాలుగు క్యారెట్ల బంగారంతో పూత పూస్తాం. ఫినిషింగ్ తర్వాత అచ్చమైన బంగారు ఆభరణాల్లానే అనిపిస్తాయి. అన్నట్టు, ఇటీవల మేం తీసుకొచ్చిన స్పైస్ కలెక్షన్‌కు మంచి పేరొచ్చింది. ఇందులో లవంగాలు, దాల్చిన చెక్క, మొగ్గ, మిరియాలు, పువ్వు.. లాంటి మసాలా దినుసులతో చెవి దుద్దులు, బ్రేస్‌లెట్లు, గొలుసులు రూపొందించాం. ఇవి కాక ఖర్జూరాలు, శీకాకాయలాంటివీ మా ఆభరణాల్లో ఇమిడిపోయాయి. పర్యావరణాన్ని ప్రేమించే వారంతా ఈ నగల్నీ ఇష్టపడుతారు' అంటారు సృష్టి. బయో జువెలరీ అంటే ప్రకృతికి మరింత అందాన్ని అద్దడమే!

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
సోమవారం 30 జూన్ 2025

# తలనొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు!

**బ్రెయిన్ ట్యూమర్...**
తలనొప్పే కదా అనుకుంటే దాని వెనుక ప్రమాదం ఉండొచ్చు. మందులు వాడినా తలనొప్పి తగ్గదు. కాని పెరుగుతూ ఉంటుంది. రెండు వారాల వరకు అలాగే ఉందంటే మెదడులో ఏ కణితో ఉందేమో అని అనుమానించాలంటున్నారు వైద్యులు. మెదడులో ఏర్పడిన కణితివల్ల ఇంట్రా క్రేనియల్ ప్రెషర్ పెరిగి, ఆయా నరాలపై ప్రభావం పడుతుంది. అందుకే తలనొప్పితో పాటు వాంతులు, చూపు మసకబారడం, ఫిట్స్ లాంటివి వస్తాయి. వీటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు.
మెదడులో ఏర్పడే కణితులు క్యాన్సర్ వల్లనే కాదు.., క్యాన్సర్ కాని కణుతులు కూడా ఏర్పడవచ్చు. వీటిని బినైన్ ట్యూమర్లు అంటారు. మెనింజోమాస్, ష్వానోమాస్, పిట్యుటరీ ట్యూమర్లు సాధారణంగా బినైన్ కణితులే ఉంటాయి. గ్లయోమాస్, మెడ్యులో బ్లాస్టోమాస్, లింఫోమాస్ లాంటివి క్యాన్సర్ కణుతులు. ట్యూమర్ ఏర్పడిన భాగాన్ని బట్టి క్యాన్సర్ల పేర్లు ఉంటాయి. న్యూరోఎపిథీలియల్ కణజాలాల నుంచి పుట్టేవి సాధారణంగా గ్లయల్ ట్యూమర్లు అయి ఉంటాయి. వీటిలో ఆస్టియోసైటోమాస్, ఆలిగోడెంట్రో గ్లయోమాస్, ఎపెన్డైమోమాస్ ప్రధానమైనవి. ష్వానోమాస్, న్యూరోఫైబ్రోమాస్ కణుతులు క్రేనియల్ లేదా స్పైనల్ నరాల నుంచి పుడుతాయి. మెదడు పొరలనుంచి పుట్టేవి మెనింజోమాస్. పిట్యుటరీ గ్రంథిలో రెండు రకాల కణుతులు ఏర్పడుతాయి. కొన్ని గ్రంథి పనితీరును దెబ్బతీస్తాయి. కొన్ని నాన్ ఫంక్షనల్ భాగాల్లో ఏర్పడుతాయి. ఫంక్షనల్ ట్యూమర్లు – ప్రొలాక్టినోమాస్, గ్రోత్ హార్మోన్ సెక్రిటింగ్ ట్యూమర్లు. కాగా నాన్ ఫంక్షనల్ ట్యూమర్లను అడినోమాస్ అంటారు. ఇవి గాకుండా లింఫోమాస్, జెర్మ్ సెల్ ట్యూమర్లు, మెటాస్టాటిక్ ట్యూమర్లు కూడా మెదడులో ఏర్పడుతుంటాయి.



**లక్షణాలు...**
మెదడు పై భాగం (సుప్రా టెంటోరియల్ విభాగం – సెరిబ్రమ్)లో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితి ఏర్పడినప్పుడు జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. ప్రవర్తనలో మార్పులు, మూత్ర విసర్జనలో సమస్యలు, కాళ్లూచేతులు బలహీనం అవుతాయి. మాటపై కూడా ప్రభావం పడుతుంది.
పెరిటల్ లోబ్‌లో కణితి ఉంటే స్పర్శ దెబ్బతింటుంది. చేతితో ఏదైనా పట్టుకున్నా స్పర్శ తెలియదు. టెంపోరల్ లోబ్‌లో కణితి ఉంటే వినికిడి, వాసనలకు సంబంధించిన సమస్యలు వస్తాయి. ఏ శబ్దమూ లేకపోయినా ఏదో వినిపిస్తుంది. ఏమీ లేకపోయినా వాసన వస్తుంది.
ఆక్సిపీటల్ లోబ్‌లో కణితి ఉంటే ద ృష్టి క్షేత్రంలో లోపాలు వస్తాయి. ఎదురుగా ఉన్నది మొత్తం కనిపించదు.
మెదడు కింది భాగంలో (ఇంట్రా టెంటోరియల్ విభాగం – బ్రెయిన్ స్టెమ్, సెరిబెల్లమ్, క్రేనియల్ నరాలు) కణితి ఏర్పడినప్పుడు నడకలో సమస్య అంటే సరిగ్గా నడవలేరు. తూలుతూ ఉంటారు. మింగడం, మాటలో సమస్య ఉంటుంది. కంట్రోల్ లేకుండా కళ్లు పైకీ కిందకీ, పక్కలకీ కదిలిస్తుంటారు. (నిస్టేగ్మస్).

**చికిత్స...**
ముందుగా మెదడుకు సిటి స్కాన్ చేస్తారు. ఆ తరువాత కణితి ఏ గ్రేడ్‌లో ఉందో తెలుసుకోవడానికి కాంట్రాస్ట్‌తో ఎంఆర్ఐ చేస్తారు. ఒకవేళ అది మెటాస్టాసిస్ అని బయటపడితే ఏ అవయవం దగ్గర కణితి మొదలైందో తెలుసుకోవడానికి పెట్–సిటి చేస్తారు. సాధారణంగా 3 సెంటీమీటర్ల సైజు కన్నా చిన్నగా ఉండే ట్యూమర్లకు, ష్వానోమాస్‌కి సర్జరీ అవసరం ఉండదు. రేడియోథెరపీతో చికిత్స చేస్తారు. సర్జరీని జనరల్ అనెస్తీషియాలో చేయొచ్చు. లేదా అవేక్ సర్జరీ కూడా చేయొచ్చు. దీన్ని అవేక్ క్రేనియాటమీ అంటారు. కదలికలను కంట్రోల్ చేసే మోటార్ భాగంలో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితులు ఏర్పడినప్పుడు జనరల్ అనెస్తీషియా ఇవ్వడం కన్నా అవేక్ క్రేనియాటమీ మంచి ఫలితాన్ని ఇస్తుంది. కణితిలో కొంచెం భాగం తీసేసి పేషెంట్ మెలకువతో ఉంటాడు కాబట్టి కాళ్లూ చేతుల కదలిక ఎలా ఉందో చెక్ చేయడం దీనివల్ల సాధ్యమవుతుంది.
కొన్నిసార్లు కణితిని తీయడానికి ముట్టుకోగానే కదలిక ప్రభావితం కావొచ్చు. ఇలాంటప్పుడు దాన్ని శస్త్రచికిత్సతో తీయకుండా, కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. కదలికలు దెబ్బతినకుండా సర్జరీ చేయడం ఈ విధానంలో సాధ్యపడుతుంది.

**స్టీరియోటాక్టిక్ బయాప్సీ...**
పుర్రె తెరువకుండా దాదాపు 2 మి.మీ. రంధ్రం చేసి, దాని గుండా చిన్న సూదిని పంపి చేసే బయాప్సీ ఇది. ఈ విధానంలో మొదట తలకు ఒక ఫ్రేమ్ ఫిక్స్ చేస్తారు. లోకల్ అనెస్తీషియా ఇస్తారు. తరువాత సిటి/ఎంఆర్ఐ చేస్తారు. అప్పుడు కొన్ని కొలతల ఆధారంగా సూదిని ఎక్కడి నుంచి, ఎంత పొడవు వరకు లోపలికి పంపాలనేది నిర్ణయిస్తారు. ఆ సూదితో బయాప్సీ తీస్తారు.
స్టీరియాటాక్టిక్ బయాప్సీ సాధారణంగా వ ృద్ధులు, జనరల్ అనెస్తీషియా ఇవ్వలేని వాళ్లకు, ఎక్కువ చోట్ల కణితులున్నవాళ్లకు, కణితి మెదడులో లోతుగా, లోపలి కణజాలాల్లో ఏర్పడినప్పుడు, మోటార్ కార్టెక్స్, థాలమస్, బ్రెయిన్ స్టెమ్ లాంటి కీలకమైన భాగాల్లో కణితులు ఏర్పడినప్పుడు ఈ రకమైన బయాప్సీ చేస్తారు. సాధారణంగా మెదడులో లోతుగా ఉన్న కణజాలాల్లో ఏర్పడే కణితులు క్యాన్సర్‌వే అయివుంటాయి. వీటికి కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. ఎక్కువ చోట్ల కణితులుండడానికి కారణం టిబి అవ్వొచ్చు.




**కారణాలు...**
డిఎన్ఎలో ఉత్పరివర్తనాలు (మార్పులు) సంభవించడం ట్యూమర్ సప్రెసార్ జీన్స్ (పి53) ఇన్‌హిబిషన్ వల్ల అసాధారణ పెరుగుదల కనిపిస్తుంది.
**వంశపారంపర్య కారణాలు –** న్యూరోఫైబ్రోమాస్, వాన్ హిప్పెల్ లిండో (విహెచ్ఎల్) సిండ్రోమ్ లాంటివి తీవ్రమైన గాయాలు (ట్రామా)

**ఆధునిక సర్జరీలు**
**మైక్రోస్కోపిక్ సర్జరీ –** మెదడు లోపలి భాగాలను మాగ్నిఫై చేసి చూపిస్తుంది కాబట్టి నార్మల్‌గా ఉన్న మెదడు కణజాలానికి, ట్యూమర్ కణజాలానికి మధ్య తేడా స్పష్టంగా తెలుస్తుంది.
**ఎండోస్కోపిక్ సర్జరీలు –** పిట్యుటరీ కణితులకు ముక్కులో నుంచి వెళ్లి కణితి తీస్తారు.
**అల్ట్రాసోనిక్ యాస్పిరేటర్**
**ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ –** సర్జరీ తరువాత ఆపరేషన్ బెడ్ మీదనే ఎంఆర్ఐ చేసి ఇంకా ఎంత ట్యూమర్ తీయాలి అనేది చూసుకోవచ్చు. రికరెన్సీ తగ్గించొచ్చు.
**న్యూరో నావిగేషన్ –** తలపై ప్రోబ్ పెట్టగానే ట్యూమర్ ఏ భాగంలో ఉందో చూపిస్తుంది. కాబట్టి ట్యూమర్ ఉన్న భాగంలోనే కట్ చేసి ఆపరేషన్ చేయొచ్చు. మొత్తం ఓపెన్ చేయాల్సిన అవసరం ఉండదు.

**సర్జరీ తరువాత...**
బయాప్సీలో కణితి బినైన్ దా, క్యాన్సర్‌దా అనేది తెలిసిపోతుంది. బినైన్ ట్యూమర్ అయితే 6 నెలలకు ఒకసారి ఫాలోఅప్‌కు రమ్మంటారు. క్యాన్సర్ కణితి అయితే రేడియేషన్, కీమోథెరపీ కోసం క్యాన్సర్ స్పెషలిస్టు దగ్గరికి పంపిస్తారు.

# మానసిక సమస్యల్లో మన దేశమే టాప్!...



శరీరానికి ఏ చిన్న దెబ్బ తగిలినా డాక్టర్ దగ్గరికి పరుగులు తీస్తాం. అదే.. మనసుకు గాయమైతే ఏడుస్తూ కూచుంటాం. అందుకే మనదేశంలో మానసిక సమస్యలు, డిప్రెషన్లు, ఆత్మహత్యలు, సైకోపతిక్ సమస్యలు ఎక్కువౌతున్నాయి. ప్రపంచంలోనే చైనాతో పాటుగా ఈ అంశంలో మనమే ముందున్నామని, ఇప్పటికైనా మేల్కోవాలని సూచిస్తున్నాయి ఇటీవలి అధ్యయనాలు. ప్రపంచవ్యాప్తంగా మానసిక సమస్యలున్నవాళ్లు చికిత్స తీసుకోకుండా ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఇండియా, చైనా దేశాల్లోనే ఉన్నారని ఇటీవలి అధ్యయనంలో తేలింది. లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్‌కి చెందిన ప్రొఫెసర్ విక్రమ్ పటేల్ బ ృందం నిర్వహించిన అధ్యయనంలో ఆలోచించాల్సిన అంశం వెలుగుచూసింది. ఈ అధ్యయన ఫలితాలను ప్రముఖ అంతర్జాతీయ పత్రిక లాన్సెట్ ప్రచురించింది. ఇండియా, చైనా దేశాల్లో కలిపి 2.5 బిలియన్లకు పైగా జనాభా ఉంది. అంటే ప్రపంచ జనాభాలో ఇది 38 శాతం. మానసిక, న్యూరలాజికల్ సమస్యలతో ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఈ రెండు దేశాల్లోనే ఉన్నారు. అంటే అభివ ృద్ధి చెందిన దేశాల్లో కన్నా ఈ సంఖ్య ఎక్కువ. వీళ్లు చికిత్స తీసుకోకుండా ఇలాగే ఉంటే 2025 నాటికి 39.6 మిలియన్ల సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితాన్ని చైనీయులు, 38.1 మిలియన్ సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితాన్ని భారతీయులు కోల్పోతారని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు. మానసిక వైద్యం కోసం తగినంత బడ్జెట్ లేకపోవడం, మానసిక వైద్య నిపుణులు చాలా తక్కువ సంఖ్యలో ఉండడం, గ్రామాల్లో మానసిక సేవలు లభించకపోవడం లాంటి కారణాలు ఒక ఎత్తయితే, మానసిక వైద్యం పట్ల ఉన్న అనేక రకాల అపోహలు ఈ పరిస్థితికి మరో కారణం. చైనాలో సైకోటిక్ వ్యాధులతో బాధపడుతున్నవాళ్లలో 40 శాతం మందికి చికిత్స అందడం లేదు. కాగా, మనదేశంలో ప్రతి 10 మందిలో ఒకరికి మాత్రమే సరైన మానసిక వైద్యం అందుతోంది. శరీరానికి వైద్యం ఎంత అవసరమో, మానసికమైన సమస్యలకు కూడా వైద్యసహాయం అంతే ముఖ్యమని ఇప్పటికైనా అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# రక్తాన్ని పెంచే ఇనుము సులభంగా శరీరానికి చేరాలంటే...



ఆడపిల్లల్లో రక్తహీనత అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎదిగే వయసులో సరైన పోషకాలు అందకపోతే తరువాత రకరకాల సమస్యలు వస్తాయి. ఆడపిల్లలకు రక్తవ ృద్ధిని పెంచే ఇనుము ఉండే ఆహారం ఎక్కువగా ఇవ్వాలి. అయితే చాలా సందర్భాల్లో ఇనుము ఎక్కువగా లభించే బీట్‌రూట్లు, చిక్కుళ్లను తరచూ తీసుకున్నా రక్తవ ృద్ధి కనిపించదు. ఇందుకు కారణం చిన్న పొరపాట్లే. అందుకే...
– సాధారణంగా చికుక్కళ్ల వంటి కూరగాయల కన్నా చేపలు, ఇతర మాంసాహారం ద్వారా లభించే ఇనుమును మన శరీరం చాలా త్వరగా, ఎక్కువగా గ్రహిస్తుంది. కాబట్టి కూరగాయలతో పాటు కొద్ది మాంసాహారాన్ని కూడా తీసుకుంటే ఇనుము శోషణ బాగుంటుంది.
– కూరగాయల నుంచి శరీరానికి ఇనుము సులభంగా చేరాలంటే వీటితో పాటు విటమిన్–సి లభించే నారింజ, బత్తాయి, టొమాటో వంటి సిట్రస్ పండ్లు కూడా తీసుకోవాలి. సిట్రస్ ఫలాలు ఇనుము శోషణను వేగవంతం చేస్తాయి. భోజనం కాగానే ఈ పండు తీసుకుంటే బావుంటుంది.
– గోధుమ అన్నం, వరి, జొన్నలు, సజ్జలు, చింతపండు వంటి వాటిలో ఉండే టానిన్లు ఆకుకూరల నుంచి లభించే ఇనుము శరీరానికి చేరకుండా అడ్డుకుంటాయి. కాబట్టి ఆకుకూరలను పైవాటితో కలిపి తీసుకోకూడదు.
– అల్పాహారం లేదా భోజనం చేయగానే టీ, కాఫీలు తాగడం చాలామందికి అలవాటు. కాని ఇవి ఇనుమును శరీరం గ్రహించకుండా ఆటంకపరుస్తాయి. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం మంచిది.



# ఇవి తింటే.. ఆరోగ్యం మీ వెంటే..!

పండ్లు, కాయగూరలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు ప్రక ృతి మనకు అందించిన ఆరోగ్యవరాలు. ఆయా సీజన్లలో పండే పండ్లను తినడం అంటే ఆరోగ్యాన్ని పెంచుకుంటున్నట్టే. అన్నంతో పాటుగా ప్రక ృతిసిద్ధమైన పండ్లు, కూరగాయలు, ఇతర త ృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటే శరీరానికి కావలసినన్ని పోషకాలు సంపూర్ణంగా లభిసాయి. ఇదే ఉత్తమమైన, ఆరోగ్యకరమైన జీవనవిధానమని ప్రక ృతి వైద్యం చెబుతుంది. కొన్ని రకాల ఆహారపదార్థాలు మిగిలిన వాటితో పోలిస్తే చాలా తేలిగ్గా మనకు కావాల్సిన పోషకాలను అందించడంలో సహాయపడతాయి. అలాంటి వాటిలో కొన్ని...
ఉసిరికాయలు : వీటిని ఆహారంలో తీసుకుంటే చెడుకొవ్వును, రక్తంలోని చక్కెరను, ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గిస్తాయి. అంతేగాక వీటిలో సి–విటమిన్ పుష్కలంగా ఉంటుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.
ఎలా తినాలి? : ప్రతిరోజూ ఒక టేబుల్‌స్పూన్ ఉసిరి రసాన్ని తేనెతో కలిపి సలాడ్ చేసుకుని తినవచ్చు. లేదా ఉసిరిరసాన్ని నీళ్లలో కలుపుకొని ఉదయంపూట తాగవచ్చు.
చిక్కుళ్లు : బీన్స్‌లోని ప్రొటీన్లు, పీచు బరువును నియంతిచుకోవడానికి తోడ్పడతాయి. గుండెజబ్బు, క్యాన్సర్ లాంటి వ్యాధులను నివారిస్తాయి. వీటిలో యాటిఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి.
ఎలా తినాలి? : ఉడకబెట్టిన బీన్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. లేదా సూప్‌లు, సలాడ్‌లలో కలిపి కూడా తినవచ్చు.
బీట్‌రూట్ : బీట్‌రూట్‌లలో ఫోలేట్, మాంగనీస్, పొటాషియం తగిన మోతాదులో ఉంటాయి. శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వీటిని ఎక్కువగా తినడం వల్ల రక్తవ ృద్ధి కూడా ఉంటుంది.
ఎలా తినాలి? : పచ్చి బీట్‌రూట్ తురుమును సలాడ్‌లలో కలిపి, లేదా కొత్తిమీరతో తినవచ్చు.
బ్లూబెర్రీస్ : బ్లూబెర్రీలలోని పీచు, యాంటి ఆక్సిడెంట్లు వాపు, నొప్పులను తగ్గిస్తాయి. ఇది గుండెజబ్బులను నివారించడమే కాకుండా పెద్దపేగు క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది కూడా.
ఎలా తినాలి? : ఓట్స్, మొలకలు, పెరుగన్నంతో కలిపి తినవచ్చు. లేదా బేకింగ్ కోసం వాడవచ్చు.
పెరుగు : దీనిలోని మంచి బాక్టీరియా జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనిలో ప్రొటీన్లు, కాల్షియం చాలా ఎక్కువ.
ఎలా తినాలి? : అన్నంలో కలుపుకొని తినడమే కాకుండా పండ్లముక్కలు వేసుకుని కూడా తినవచ్చు. కొత్తిమీర చల్లుకుని తిన్నా బావుంటుంది. తాజా పెరుగును అలాగే తినేయవచ్చు.
కోడిగుడ్లు : కోడిగుడ్లలో ప్రొటీన్లు, ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, మినరల్స్ సమ ృద్ధిగా ఉంటాయి.
ఎలా తినాలి? : బాగా ఉడకబెట్టి, మెత్తగా చేసి, అందులో కొద్దిగా ఉప్పు చల్లి, ఆలివ్ నూనెతో కలిపి తింటే మంచిది.
మెంతులు : ఇవి రక్తంలో గ్లూకోజ్ నిల్వలను తగ్గిస్తాయి. వీటిలో ఉండే పీచుపదార్థాలు చెడు కొవ్వు, ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా నివారిస్తుంది.
ఎలా తినాలి? : ఒక టేబుల్ స్పూన్ మెంతిపిండిని చపాతీపిండిలో కలుపుకోవచ్చు. లేదా తగినంత పిండిని ఇతర కూరల్లో వేసుకోవచ్చు.
వెల్లుల్లి : ఒక టేబుల్ స్పూన్ పచ్చి వెల్లుల్లిని రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా చెడుకొవ్వును, అధిక రక్తపోటును తగ్గించుకోవచ్చు.
ఎలా తినాలి? : వీటిని అతి చిన్న ముక్కలుగా తరిగి సలాడ్‌లలోను, సూప్‌లలోను, సాస్‌లోను కలుపుకోవచ్చు.
అల్లం : రక్తప్రసరణకు తోడ్పడే అల్లం కీళ్లవాతం, గుండెజబ్బులు, తలనొప్పులు, తిమ్మిరిని కూడా తగ్గిస్తుంది.
ఎలా తినాలి ?: సూప్‌లలో, సాస్‌లలో కలుపుకొని తినొచ్చు. టీలో వేసుకోవచ్చు. ప్రతిరోజూ ఒక టేబుల్ స్పూన్ అల్లం తప్పనిసరిగా తినాలి.
తేనె : మన జీర్ణకోశంలో ఉండే మంచి బాక్టీరియాను పెంచుతుంది తేనె. అంతేకాదు, శ్వాసకోశ సంబంధమైన ఇబ్బందులను తగ్గించడానికి కూడా పనికొస్తుంది.
ఎలా తినాలి? : పెరుగుతోనో, టీలోనో లేదా బ్రెడ్‌పైన రాసుకుని గాని తినవచ్చు.
పుట్టగొడుగులు : వీటిలో కేలరీలు చాలా తక్కువ. శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు ప్రత్యేకించి విటమి బి, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి.
ఎలా తినాలి? : ఆలివ్ నూనెలో వేయించుకుని, ఇంట్లో చేసుకున్న పిజ్జా, పాస్తాల మీద చిన్న చిన్న ముక్కలుగా చల్లుకుని తినవచ్చు.
ఓట్స్ : వీటిలో పీచు బాగా ఉంటుంది. గుండెకు ఆరోగ్యాన్నిచ్చే త ృణధాన్యాలలో ఇది ఒకటి. ఎల్‌డీఎల్ కొవ్వును కరిగిస్తుంది.
ఎలా తినాలి? : పాలలో కలిపి, తేనెలో కలిపి, ఇతర ధాన్యపు మొలకలతో కలిపి రకరకాల పదార్థాలు చేసుకుని తినవచ్చు.
గుమ్మడి గింజలు : వీటిలో ప్రొటీన్లు, పీచు, మంచి కొవ్వు, స్టెరాల్స్ ఉన్నాయి. ఇవి ఎల్‌డిఎల్ కొవ్వును కరిగిస్తాయి.
ఎలా తినాలి? : సలాడ్‌లతో కలిపి లేదా వేడిగా మిగిలిన ధాన్యాలతో కలిపి తినవచ్చు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
సోమవారం 30 జూన్ 2025

# ఫ్రీగా క్రెడిట్ కార్డులు మంజూరు చేస్తున్న బ్యాంకులు.. లిస్ట్‌లో టాప్ బ్యాంకులు



బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం చాలా సులభం. అయితే వాటిని నిర్వహించడం మాత్రం చాలా కష్టం. చాలా బ్యాంకులు క్రెడిట్ కార్డులపై హిడెన్ చార్జీలతో వినియోగదారులపై భారాన్ని వేస్తాయి. చాలా వరకు బ్యాంకులు క్రెడిట్ కార్డుల వినియోగంపై వార్షిక రుసుము విధిస్తాయి. దాంతో ఆగకుండా ఇతర చార్జీలను కూడా వసూలు చేస్తాయి. ఈ నేపథ్యంలో ఇటీవల కొన్ని బ్యాంకులు ఎలాంటి చార్జీలు లేకుండా క్రెడిట్ కార్డులను రిలీజ్ చేస్తున్నాయి. ముఖ్యంగా వార్షిక రుసుము కూడా మాఫీ చేస్తూ కార్డులను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఉచితంగా క్రెడిట్ కార్డులను మంజూరు చేసే టాప్ బ్యాంకులను ఓ సారి తెలుసుకుందాం.

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ క్లాసిక్ క్రెడిట్ కార్డ్

ఈ కార్డుకు వార్షిక లేదా జాయినింగ్ ఫీజు లేదు, వెలకమ్ బోనస్‌లు కూడా ఉన్నాయి. కొత్త వినియోగదారులు తమ మొదటి ఈఎంఐ లావాదేవీపై రూ. 500 గిఫ్ట్ వోచర్‌ను ఆశ్వాదించవచ్చు. అలాగే రూ. 1,000 వరకు క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. ఇతర ప్రయోజనాల విషయానికి వస్తే సినిమా టిక్కెట్లపై 25 శాతం తగ్గింపు, 1 శాతం ఇంధన సర్‌ఛార్జ్ మినహాయింపు, 300 కంటే ఎక్కువ భాగస్వామి వ్యాపారుల వద్ద ప్రత్యేక తగ్గింపులు అందుబాటులో ఉన్నాయి.

అమెజాన్ పే ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్

ఈ కార్డుకు కూడా ఎలాంటి వార్షిక రుసుములు లేవు. అలాగే రివార్డ్ పాయింట్లపై ఎలాంటి గడువు ఉండకపోవడం ఈ కార్డు ప్రత్యేకత. ఈ కార్డు ద్వారా అమెజాన్ ప్రైమ్ సభ్యులు అమెజాన్‌లో చేసే కొనుగోళ్లపై 5శాతం, ప్రైమ్ కాని వినియోగదారులకు 3 శాతం, ఇతర అన్ని ఖర్చులపై 1 శాతం క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నారు. అలాగే ఈ కార్డుపై ఇంధన సర్‌ఛార్జ్ మినహాయింపు కూడా అందుబాటులో ఉంది. కాబట్టి రోజువారీ ఖర్చులకు ఈ కార్డు సరిగ్గా సరిపోతుంది.

బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రైమ్ క్రెడిట్ కార్డ్

ఈ కార్డ్ కొత్తగా క్రెడిట్ పొందిన లేదా ఆదాయ రుజువు లేని వ్యక్తులకు సరైన ఎంపిక. ఎందుకంటే ఇది రూ. 15,000 లేదా అంతకంటే ఎక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై జారీ చేస్తారు. ఈ కార్డుకు కూడా ఎలాంటి వార్షిక రుసుము లేదు. అలాగే ఈ కార్డు వినియోగదారులు మొదటి 60 రోజుల్లో రూ. 5,000 ఖర్చు చేయడం చేస్తే 500 బోనస్ రివార్డ్ పాయింట్లను అందిస్తున్నారు. అలాగే కొనుగోళ్లపై ఖర్చు చేసే ప్రతి రూ. 100 కు 2 రివార్డ్ పాయింట్లను కూడా అందిస్తున్నారు. రూ. 2,500 కంటే ఎక్కువ కొనుగోళ్లను 6 నుండి 48 నెలల వరకు సులభమైన ఈఎంఐలుగా మార్చుకునే సౌలభ్యం కూడా అందుబాటులో ఉంది.

యాక్సిస్ బ్యాంక్ నియో క్రెడిట్ కార్డ్

ఈ కార్డు మంజూరు చేసిన మొదటి సంవత్సరం ఎలాంటి రుసుము ఉండవు. కానీ రెండో సంవత్సరం నుంచి నామమాత్రపు రుసుము రూ.250 వసూలు చేస్తారు.

వినియోగదారులు ఫుడ్ డెలివరీపై రూ.120 తగ్గింపు, పేటీఎం ద్వారా రీఛార్జ్‌లు, డీటీహెచ్ చెల్లింపులపై 5 శాతం తగ్గింపు, ఎంపిక చేసిన రెస్టారెంట్లలో 15 శాతం వరకు తగ్గింపును పొందుతారు. అలాగే రూ.2,500 కంటే ఎక్కువ బిల్లులపై గరిష్ట డిస్కౌంట్ రూ.500 అందిస్తారు.

# వ్యాపారం

## ఇటుక.. ఇటుక కూడబెడుతోంది.. బంగారు రహస్య నిధిని తొలిసారి బయటపెట్టిన రిజర్వ్ బ్యాంక్




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలను భారీగా పెంచుకుంటోంది. పసిడి నిల్వల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్, 2025 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద మొత్తం 880 టన్నులు (8.8 లక్షల కిలోలు) బంగారం నిల్వలు చేరుకున్నాయి. దేశంలోని ప్రతి ఇంటిలాగే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా బంగారం ప్రాముఖ్యతను బాగా అర్థం చేసుకుంది. 1991 ఆర్థిక సంక్షోభం నుండి గుణపాఠం నేర్చుకున్న తర్వాత, ఇప్పుడు దాని బంగారు నిల్వలను చాలా రెట్లు పెంచుకోవడానికి ఇదే కారణం.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలను భారీగా పెంచుకుంటోంది. పసిడి నిల్వల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్, 2025 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద మొత్తం 880 టన్నులు (8.8 లక్షల కిలోలు) బంగారం నిల్వలు చేరుకున్నాయి. దేశంలోని ప్రతి ఇంటిలాగే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా బంగారం ప్రాముఖ్యతను బాగా అర్థం చేసుకుంది. 1991 ఆర్థిక సంక్షోభం నుండి గుణపాఠం నేర్చుకున్న తర్వాత, ఇప్పుడు దాని బంగారు నిల్వలను చాలా రెట్లు పెంచుకోవడానికి ఇదే కారణం.ప్రస్తుతం, భారతదేశం బంగారు నిల్వలు 880 టన్నులు. కేంద్ర బ్యాంకు మొదటిసారిగా తన బంగారు ఖజానాను చూపించింది. '%=దీ×% అన్‌లాక్డ్: బియాండ్ ది రూపాయి' అనే ఐదు భాగాల డాక్యుమెంటరీ %=దీ×% రహస్య నిధిని గురించి వెల్లడించింది. ఈ డాక్యుమెంటరీని జియో హాట్‌స్టార్ సహకారంతో ప్రారంభించారు. ప్రత్యేకత ఏమిటంటే కేంద్ర బ్యాంక్ వివిధ ప్రదేశాలలో ఇటుకల రూపంలో బంగారాన్ని దాచుతున్నట్లు స్పష్టమవుతోంది. బంగారు నిల్వలలో ఉంచిన ఒక ఇటుక బంగారం బరువు 12.5 కిలోలు. ఆర్‌బిఐ తన పాత్రను ప్రజల ముందుకు తీసుకురావడానికి దీనిని విడుదల చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద కరెన్సీ నోట్ల ఉత్పత్తిదారులలో భారతదేశం ఒకటి. అమెరికాలో ఇది దాదాపు 5,000 కోట్ల యూనిట్లు, యూరప్‌లో ఇది 2,900 కోట్ల యూనిట్లు, భారతదేశంలో ఇది 13,000 కోట్ల యూనిట్లు.డాక్యుమెంటరీలో ఇచ్చిన సమాచారం ప్రకారం, "1991 ఆర్థిక సంక్షోభం తర్వాత కేంద్ర బ్యాంక్ బంగారు నిల్వలను చాలా రెట్లు పెంచింది. దేశంలో బంగారు నిల్వల సంరక్షకుడిగా, దాదాపు 880 టన్నుల బంగారం చాలా సురక్షితమైన ప్రదేశాలలో దాచింది. చాలా తక్కువ మందికి బంగారు ఖజానాలను యాక్సెస్ చేసేందుకు వీలు ఉంటుంది. కేంద్ర బ్యాంక్ అధికారులు, "బంగారం కేవలం ఒక లోహం మాత్రమే కాదు, దేశ బలం. దేశాలు ఏర్పడుతూనే ఉంటాయి. విచ్ఛిన్నం అవుతూనే ఉంటాయి. ఆర్థిక వ్యవస్థలో హెచ్చు తగ్గులు ఉంటాయి. కానీ బంగారం ఎల్లప్పుడూ దాని విలువను కొనసాగిస్తుంది" అని ఆర్‌బీఐ అధికారులు అంటున్నారు. రిజర్వ్ బ్యాంక్ కొనుగోలు చేస్తున్న బంగారంలో చాలా వరకు విదేశాల్లోనే ఉంది. అయితే తన వ్యూహాన్ని మార్చుకున్న రిజర్వ్ బ్యాంక్, దేశంలోకి బంగారాన్ని తీసుకొస్తోంది. దేశీయ నిల్వలను ఇటీవలి కాలంలో భారీగా పెంచుకుంటోంది. డేటా ప్రకారం, జూన్ 20తో ముగిసిన వారంలో బంగారు నిల్వల విలువ %వి%573 మిలియన్లు తగ్గి 85.74 బిలియన్లకు చేరుకుంది. అదే సమయంలో, ఈ కాలంలో విదేశీ మారక నిల్వలు %1.01 బిలియన్లు తగ్గి 697.93 బిలియన్లకు చేరుకున్నాయి.

## : ఆసియా కప్ సమరానికి ముహూర్తం ఫిక్స్! భారత్- పాక్ మ్యాచ్ జరుగుతుందా? క్లారిటీ ఇదిగో




ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకుంది. పాక్ ను అన్ని విధాలుగా దెబ్బ తీసింది. ఈ చర్యతో ఇరు దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారత దేశం చాలా వరకు పాకిస్తాన్ తో సంబంధాలను తెంచుకుంది. ఇప్పుడు దీని ప్రభావం క్రీడల్లోనూ కనిపిస్తోంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తత కారణంగా, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ టోర్నమెంట్ నిర్వహణ సందిగ్ధంలో పడింది. అయితే, ఇప్పుడు %ూజజ% అంటే ఆసియా క్రికెట్ కమిటీ ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడానికి సిద్ధంగా ఉందని తెలుస్తోంది. మీడియా నివేదికల ప్రకారం, ఆసియా కప్ 2025 టోర్నమెంట్ సెప్టెంబర్ 10 నుండి ప్రారంభం కావచ్చు. 2025 ఆసియా కప్ టోర్నమెంట్ ఆతిథ్య హక్కులు మన దగ్గరే ఉన్నాయి. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 కూడా ఇండియాలోనే జరుగుతుంది. ఆ నేపథ్యంలో, ఆసియా కప్ టోర్నమెంట్ కూడా టి20 ఫార్మాట్ ప్రకారం జరుగుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్‌కు ముందు, రెండు జట్ల మధ్య మ్యాచ్‌లు భారతదేశం-పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అనుమతితో మూడవ వేదికలో నిర్వహించాలని నిర్ణయించారు. దీని ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్ లో నిర్వహించినప్పటికీ టీమిండియా అన్ని మ్యాచ్‌లు యూఏఈలో జరిగాయి. ఇప్పుడు ఆసియా కప్ 2025 ను కూడా అలాగే నిర్వహించవచ్చని తెలుస్తోంది. దీని ప్రకారం పాక్ తమ మ్యాచ్‌లను యూఏఈలో ఆడనుంది. కానీ ఇప్పుడు మ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య రాజకీయ ఉద్రిక్తలు మరింత పెరిగాయి. దీంతో ఈ మెగా టోర్నీలో పాకిస్తాన్ పాల్గొంటుందా? ఒకవేళ పాల్గొన్న భారత్ దాయాది జట్టుతో ఆడుతుందా అన్నది ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. ఈ విషయాలపై మరి కొన్ని రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశముంది.

ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారతదేశం, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ మరియు %ఖూజు% అనే 6 జట్లు పాల్గొంటాయి. అయితే, జూలై మొదటి వారంలో దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోది. అదే సమయంలో టోర్నమెంట్ షెడ్యూల్ ప్రకటించబడుతుందని కూడా చెబుతున్నారు. ఆసియా కప్ 2023 టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్ ప్రకారం నిర్వహించారు. ఆ సమయంలో, పాకిస్తాన్ టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇచ్చింది.

# క్రీడలు

## అంపైర్ నిర్ణయాలపై విమర్శలు.. కట్‌చేస్తే.. విండీస్ కోచ్‌కు బిగ్ షాకిచ్చిన ఐసీసీ



వెస్టిండీస్ క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ డారెన్ సామీకి అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) షాకిచ్చింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో అంపైర్ నిర్ణయాలపై బహిరంగంగా విమర్శలు చేసినందుకు గాను సామీని ఐసీసీ మందలించింది. అతని మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా జతచేసింది.బార్బడోస్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో వెస్టిండీస్ 159 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్ రెండో రోజు ఆట ముగిసిన తర్వాత జరిగిన మీడియా సమావేశంలో డారెన్ సామీ థర్డ్ అంపైర్ అడ్రియన్ హోల్‌స్టాక్ తీసుకున్న కొన్ని నిర్ణయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. వెస్టిండీస్ బ్యాటర్లు రోస్టన్ ఛేజ్, షై హోప్ అవుట్ అయిన విధానంపై సామీ సందేహాలు వ్యక్తం చేశాడు. అంపైరింగ్‌లో స్థిరత్వం లేదని, తమ జట్టుపై ఏదైనా పక్షపాతం ఉందా అని ప్రశ్నించాడు."మేం కొన్ని అంపైర్ నిర్ణయాలపై ఆందోళన చెందకూడదనుకుంటున్నాం. కానీ, వరుసగా కొన్ని నిర్ణయాలు చూసినప్పుడు, అవి ప్రశ్నలను లేవనెత్తుతుంది. మా జట్టుపై ఏదైనా వ్యతిరేకత ఉందా? అనేది సందేహం వస్తోంది" అని సామీ వ్యాఖ్యానించాడు. ముఖ్యంగా థర్డ్ అంపైర్ అడ్రియన్ హోల్‌స్టాక్ గతంలో కూడా ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నాడని, ఇది తనకు ఇంగ్లండ్‌లోనే మొదలైందని సామీ పేర్కొన్నాడు.

ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని ఆర్టికల్ 2.7ను సామీ ఉల్లంఘించినట్లు మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్ నిర్ధారించారు. ఈ ఆర్టికల్ అంతర్జాతీయ మ్యాచ్‌లలో అంపైర్లు, ఆటగాళ్లు లేదా టీమ్ అధికారులపై బహిరంగంగా విమర్శలు చేయడం లేదా అనుచిత వ్యాఖ్యలు చేయడం నిషేధిస్తుంది. సామీ తన నేరాన్ని అంగీకరించాడు. దీంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే జరిమానా విధించారు.

సామీ వ్యాఖ్యలకు మద్దతుగా వెస్టిండీస్ టెస్టు కెప్టెన్ రోస్టన్ ఛేజ్ కూడా గళం విప్పాడు. అంపైర్లు తప్పులు చేసినప్పుడు వారికి కూడా జరిమానాలు విధించాలని ఐసీసీని కోరాడు. ఆటగాళ్లు తప్పులు చేస్తే శిక్షలు అనుభవిస్తారని, మరి అంపైర్లు తప్పులు చేస్తే ఎందుకు శిక్షించరు అని ప్రశ్నించాడు. మ్యాచ్‌లో కొన్ని వివాదాస్పద నిర్ణయాలు తమకు వ్యతిరేకంగా వెళ్లడం వల్ల ఆటపై తీవ్ర ప్రభావం పడిందని ఛేజ్ పేర్కొన్నాడు.ఈ సంఘటన క్రికెట్ ప్రపంచంలో అంపైరింగ్ ప్రమాణాలు, వాటిపై ఆటగాళ్లు, కోచ్‌లు చేసే వ్యాఖ్యలపై మరోసారి చర్చకు దారితీసింది.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
సోమవారం 30 జూన్ 2025

## నడుము చూపిస్తూ హొయలు పోతూ...

# లెజెండ్ బ్యూటీ కవ్వింత



మోడల్‌గా కెరీర్ ను ఆరంభించి ఆ తర్వాత సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ సోనాల్ చౌహాన్. తెలుగు లో ఈ అమ్మడు రెయిన్ బో అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కానీ ఆ సినిమా నిరాశ పరిచింది. అయితే బాలయ్య లెజెండ్ సినిమాలో నటించి మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. లెజెండ్ సినిమా తో వచ్చిన సక్సెస్ కారణంగా ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తుందని అంతా భావించారు. కానీ లెజెండ్ సినిమా యొక్క సక్సెస్ ను సోనాల్ చౌహాన్ సద్వినియోగం చేసుకోలేక పోయింది. ఆకట్టుకునే అందంతో పాటు సోనాల్ నటన పరంగా పలు సినిమాలో మెప్పించింది కానీ ఆఫర్లు మాత్రం దక్కించుకోలేక పోతుంది. ఈ మధ్య కాలంలో ఆఫర్లు తగ్గినా కూడా వార్తల్లో మాత్రం ఉంటూనే ఉంది. కారణం సోనాల్ యొక్క అందం. ఇన్ స్టా గ్రామ్ లో ఈమె షేర్ చేసిన ఫోటోలు మరియు వీడియోలు ఎప్పటికప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉన్నాయి. ముఖ్యంగా ఈమె స్కిన్ షో ఫోటోలు కన్నుల విందు చేస్తున్నాయి. తాజాగా టాప్ ను ఇంకాస్త పైకి అన్నట్లుగా మడిచి నడుము అందాన్ని చూపిస్తూ హొయలు పోతూ కన్నుల విందు చేస్తుంది. ఆకట్టుకునే అందం తో ఈమె సొంతం అవ్వడంతో అంతా కూడా ఈ ఫోటోలను తెగ లైక్ చేస్తున్నారు. ఈ స్థాయిలో కవ్విస్తూ ఉంటే మళ్లీ ఈమెను తెలుగు లో స్టార్ ఫిల్మ్ మేకర్స్ కోరుకునే అవకాశాలు ఉన్నాయి. పూర్తిగా టాలీవుడ్ కు దూరం అవ్వకుండా అప్పుడప్పుడు కనిపిస్తూనే ఉంది. ముందు ముందు ఈమె మరిన్ని సినిమాల్లో నటిస్తుందేమో చూడాలి.

# కృతిశెట్టి.. గ్లామర్ డోస్‌తో చంపేస్తోందిగా..



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా ఎదిగేందుకు కృతి శెట్టి తెగ ప్రయత్నిస్తోంది. ఈ క్యూట్ అండ్ హాట్ బ్యూటీ ఉప్పెన సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ కావడంతో కృతి క్రేజ్ బాగా పెరిగిపోయింది. ఈ సినిమా విడుదల సమయంలో కృతి జస్ట్ టీనేజ్ గర్ల్. దీంతో చాలా ఫ్రెష్ లుక్ తో కనిపించి ఆకట్టుకుంది. అందం అమాయకత్వం కలబోసినట్లుగా ఉండటంతో అందరికీ తెగ నచ్చేసింది. అప్పటి నుంచి చాలా కాలం అందరూ బేబమ్మ జపమే చేశారు.ఆ తర్వాత ఈ బ్యూటీకి ఆఫర్లు బాగానే క్యూ కట్టాయి. వరసగా కుర్ర హీరోల సరసన నటించేసింది. శ్యామ్ సింగరాయ్ బంగార్రాజు సినిమాలు హిట్ అయ్యాయి. కానీ ఆ తర్వాత మాచర్ల నియోజకవర్గం వారియర్ తాజాగా కస్టడీలు ఫ్లాప్ లు కావడంతో ఆమె గ్రాఫ్ కాస్త వెనకపడింది. అందుకు ఈ సారి నుంచి సినిమాల ఎంపిక విషయంలో చాలా కేర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. తన లుక్ మొత్తం కృతి మార్చేసింది. చాలా ఫిట్ గా మారింది. సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా మారింది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడం మొదలుపెట్టింది. ఈ ఫోటోలు ఇప్పుడు ఆకట్టుకుంటున్నాయి. మొన్నటి మొన్న చీరలో అందరినీ మెస్మరైజ్ చేసిన ఈ బ్యూటీ తాజాగా లెహంగాలో మెరిసింది. బ్రౌన్ కలర్ పింక్ ఫ్లోరల్ కాంబినేషన్ లెహంగాకి మల్టీ కలర్ స్లీవ్ లెస్ జాకెట్ తో పెయిర్ చేసింది. హెయిర్ పోనిటైల్ గా టై చేసింది. ఇక చెవులకు పెద్ద జంకాలు ధరించింది. తన నడుము అందాల వరకు చూపిస్తూ ఫోటోలు షేర్ చేసింది.

కాగా దానికి ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు ఆకట్టుకుంటోంది. మళ్లీ ఫ్రెష్ గా స్టార్ట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఫ్రెష్ గా స్టార్ట్ చేయడం అంటే కొత్త ప్లేస్ కి మారడం కాదని మైండ్ సెట్ మార్చుకోవడం అంటూ పేర్కొనడం గమనార్హం. ఈ ఫోటోలు ఇప్పుడు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం వరస ఫ్లాప్ లో డీలా పడిన కృతికి ఓ స్టార్ హీరోలో నటించే అవాకశం వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమాలో కృతి పాత్ర కాస్తా గ్లామరస్గా ఉంటుందట. అందులో భాగంగా ఓ సన్నివేశంలో కథకు తగ్గట్లు కృతి బికినీలో కనిపించనున్నారట. అయితే ఈ సినిమాలో బికినీ ధరించేందుకు నిర్మాతలు కృతికి రూ. 4 కోట్లు ఇచ్చేందుకు రెడీగా ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఇవి కేవలం రూమర్స్ మాత్రమే. దీని గురించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

# ప్రేమ కోసమే పుట్టినోడు సత్యప్రేమ్.. కానీ!?




# ఫ్యాషనిస్టా జాన్వీ.. ఆ కటింగ్‌లోనే ఉంది మజాక్!



ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ ని అనుకరించడంలో నేటితరం కథానాయికలు ఒకరితో ఒకరు పోటీపడుతున్నారు. ముఖ్యంగా శ్రీదేవి నటవారసురాలిగా వెండి తెరకు పరిచయమైన జాన్వీ కపూర్ నటవారసుల్లోనే ట్రెండీ ఫ్యాషనిస్టాగా వెలిగిపోతున్న సంగతి తెలిసిందే. నిరంతరం ఫ్యాషన్ సెన్స్ పరంగా గేమ్ ని పీక్స్ కి చేర్చడంలో జాన్వీ కపూర్ ఎప్పుడూ విఫలం కాలేదు.బికినీ ధరించినా.. స్విమ్ సూట్ లో హొయలొలికించినా లేదా ట్రెడిషనల్ శారీలో గుబులు పెంచినా జాన్వీ స్టైలే వేరు. చిట్టి పొట్టి నిక్కర్లలో స్పెషల్ ట్రీట్ కి అసలు కొదవే లేదు. తాజాగా జాన్వీ ధరించిన చినుగుల పచ్చ గౌను అంతే ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది. డార్క్ గ్రీన్ డిజైనర్ గౌనులో జాన్వీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. నిజానికి మామ్ శ్రీదేవిలానే చామనఛాయలో కనిపించే జాన్వీ ఈ స్పెషల్ డ్రెస్ లో సంథింగ్ హాట్ గా కనిపిస్తోందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. జాన్వీ కెరీర్ మ్యాటర్ కి వస్తే .. వరుసగా రిలీజ్ కి రానున్న డిస్నీ సినిమాలకు ప్రమోటర్ గా భారీ కాంట్రాక్టును కుదుర్చుకుంది.

సినిమాల పరంగా జాన్వీ కపూర్ చివరిసారిగా మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన సర్వైవల్ థ్రిల్లర్ చిత్రం -మిలిలో కనిపించింది. ఈ చిత్రం 2019లో వచ్చిన మలయాళ చిత్రం హెలెన్‌కి రీమేక్. ఈ చిత్రాన్ని బోనీ కపూర్ సమర్పణలో జెడ్ స్టూడియోస్ నిర్మించింది. ఇందులో జాన్వీ కపూర్ సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా నటించారు. తదుపరి బవాల్-'మిస్టర్ అండ్ మిసెస్ మహి-30 లాంటి భారీ ప్రాజెక్ట్ లు చేస్తోంది. జాన్వీ కపూర్- వరుణ్ ధావన్ జంటగా నటించిన బవాల్ చిత్రానికి నితేష్ తివారీ దర్శకత్వం వహించారు. ఎన్టీఆర్ 30 చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు.

తన పేరు లోనే ప్రేమ్ ఉంది. తన ప్రేమ లో సత్యం ఉంది. అందుకే అతడి పేరు సత్యప్రేమ్. మరి అతడు ప్రేమిస్తే ఆ కథను సత్య ప్రేమ్ కి కథ అని పిలవొచ్చు. ఇదే టైటిల్ ని ఎంపిక చేసుకుని ఒక పేద యువకుడి ప్రేమకథ లో మలుపులు ట్విస్టుల తో సినిమా ని తెరకెక్కించారు. 'సత్య ప్రేమ్ కి కథ' అనేది టైటిల్. కార్తీక్ ఆర్యన్ కథానాయకుడు. భూల్ భులయా 2తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన కార్తీక్ ఆర్యన్ సరసన కియరా అద్వాణీ కథానాయిక. రెండు నిమిషాల ముప్పై సెకనుల ట్రైలర్ ఆద్యంతం సత్య ప్రేమ్ తాలూకా ప్రేమకథ ను అందంగా ఆవిష్కరిస్తుంది. ఇది గుజరాతీ జంట ప్రేమకథ. తాను ప్రేమించడాకనికే పుట్టానని నమ్మే వ్యక్తికి అతడి ప్రేయసి ఈజీ గానే కనెక్టవుతుంది. ఇద్దరి మధ్యా చనువు జోకులు సరదాలు అన్నీ బాగానే ఉంటాయి. కానీ ఇంతలోనే కథ లో బోలెడన్ని ట్విస్టులు టర్నులు. అందరు యువకుల్లానే తన ప్రేమ ను గెలిపించుకునేందుకు సత్య ప్రేమ్ ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? అన్నది థియేటర్లలో చూడాలి. సవాళ్లు ఎదురవ్వని ప్రేమకథలో అంత కిక్కుండదు. కానీ సత్య ప్రేమ్ లవ్ స్టోరి లో కిక్కు ఉందా లేదా అన్నది తెర పైనే చూసి తెలుసుకోవాలి. సమీర్ విద్వాన్స్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సాజిద్ నడియాద్వాలా సమర్పణలో నమః పిక్చర్స్ నిర్మించింది. ఈ చిత్రాని కి సంగీతం తనిష్క్ బాగ్చి- మనన్ భరద్వాజ్- పాయల్ దేవ్ అందించగా.. అయనంక బోస్ సినిమాటోగ్రఫీని అందించారు.

Printed, Published and Owned by AMULYA PUBLICATION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151, and Published from H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084, Telangana State. Editor : Taili Ramakrishna Cell: 8008836669. RNI NO TGTEL/25/A1015.